శనివారం 21 జూన్ 2025

చైతన్యరథం





# యోగాంధ్ర

యోగా..
దృఢమైన దేహదారుఢ్యం
సంభ్రపర్చే సౌందర్య సౌష్టవం
సంపూర్ణ ఆయుర్దాయం
మది చల్లని ఆహ్లాదం
దేనినైనా ఎదుర్కొనే గుండె ధైర్యం...
అంతేలేని ఆనందం...
అనితరసాధ్యమైన ఆరోగ్యం
మానవాళికి భారతావని అందించిన
అద్భుత సంపద.
విశ్వశక్తుల్లోంచి రూపాన్ని, ప్రాణాన్ని పొందే
మనిషి ఆరోగ్యంగా, ఆనందంగా, ఆదర్శంగా,
అద్భుతంగా జీవించడమెలాగో నేరేది -యోగా.
పంచభూతాల నుంచి శరీరానికి, మనసుకు,
ఆత్మకు కావాల్సిన శక్తిని పుంజుకునేదెలాగో
నేర్పేది -యోగా.
మనసు, శరీరాల అపూర్వ సంగమంగా
మనిషిని మలిచే మహత్తర ప్రక్రియను
ప్రపంచంతో కలిసి ఆచరిద్దాం. విశాఖ వేదిక
సాక్షిగా నేటినుంచి 'యోగ మార్గం'లో అడుగు
పెడదాం. అత్యున్నత స్థితికి చేరుకుందాం..!.



యోగా..
ఒక భూమి, ఒక ఆరోగ్యం
యోగా..
కేవలం వ్యక్తిగత ఆరోగ్య రహస్య సూత్రం కాదు,
మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యతా
స్ఫూర్తికి ప్రతిబింబం.
యోగా..
భారత సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం.
యోగా..
శరీరం.. మనసు మధ్య సంపూర్ణ సమతుల్యత
సాధనా ప్రక్రియ.
యోగా ..
సమగ్రమైన, ప్రశాంతమైన, సంతృప్తికరమైన
జీవనశైలికి మార్గనిర్దేశి. శారీరకంగా, మానసికంగా
సాధికారతా సాధనకు శక్తివంతమైన సాధనం.

– ప్రధాని నరేంద్ర మోదీ



యోగా.. ఒక జీవన విధానం
యోగా మన సంస్కృతి, మన సంపద.
శారీరక, మానసిక ఒత్తిడిని నియంత్రించే యోగాను
నిత్యం ఆచరిద్దాం.
అందుకు -నేటినుంచే (జూలై 21 యోగా డే)
నాంది పలుకుదాం.
యోగాను జీవన విధానంగా మలచుకుందాం.
యోగ సాధనతో మనకు మనమూ రికార్డు
సృష్టిద్దాం.
వారసత్వంగా వచ్చిన యోగాను ఆచరించండి.
భవిష్యత్ తరాలకు ఆ సంపదను అందించండి.

– ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




యోగా కేవలం ఆసనాలు కాదు.
బతుకుకి క్రమశిక్షణ నేర్పే అభ్యాసన.
విద్యార్థి దశలో మా నాన్న నాతో యోగా
చేయించేవారు.
ఉదయాన్నే నిద్రలేపుతుంటే ఇబ్బంది అనిపించేది.
అధిగమించిన ఆ ఇబ్బందే.. నేడు నాకో
స్థాయినిచ్చింది.
అదే క్రమశిక్షణ పట్టుదల మీ అందరిలో ఉంది.
ఏ ఆశయాలతో ముందుకెళ్లాలనుకుంటున్నారో.. ఆ
ఆశయంపై విశ్వాసముంచండి
విజన్‌తో సాధన చేయండి.
ఆశయాన్ని సాధించుకునే శక్తి ప్రతిఒక్కరిలో ఉంది.
అందుకు -కష్టాన్ని ఇష్టం చేసుకుని పట్టుదలతో కృషి
చేయడమే.
యోగాను అనుసరించండి, ఆచరించండి,
ఆనందించండి.
యోగాను -జీవన విధానంగా మలచుకోండి!

– నారా లోకేష్





శనివారం 21 జూన్ 2025
https://www.telugudesam.org
చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



భువనేశ్వరి.. నా జీవితానికి వెలుగు

జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన సీఎం చంద్రబాబు

3

## విశాఖ.. రికార్డుల వేదిక

# నేడు యోగా డే

- సాగర నగరంలో సర్వం సిద్ధం
- గిన్నీస్ రికార్డ్స్ సాధించేలా 5 లక్షల మందితో యోగా
- ఆర్‌కే బీచ్ నుండి భీమిలి వరకు పకడ్బందీ ఏర్పాట్లు
- విశాఖ చేరుకున్న ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్

2








## మనం గర్వపడాల్సిన రోజు



- యావత్ దేశంతో పాటు ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసింది
- యోగాతో గిరిజన విద్యార్థులు చరిత్ర సృష్టించారు
- 25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేయడం వరల్డ్ రికార్డ్
- 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు
- ప్రధాని మోదీకి కానుకగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్
- ఇక అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి ఒకరోజు యోగా
- చంద్రబాబు నేర్పించిన క్రమశిక్షణ, పట్టుదలతోనే ఈ స్థాయికి
- విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో మంత్రి లోకేష్

4

## విశాఖకు కాగ్నిజెంట్

- ప్రపంచ స్థాయి ఐటీ/ఐటీఈఎస్ క్యాంపస్ ఏర్పాటు
- రూ.1,583 కోట్ల పెట్టుబడులు
- 8 వేల మందికి ఉద్యోగాలు
- కాపులుప్పాడ వద్ద 21.31 ఎకరాల భూమి కేటాయింపు
- రాష్ట్రంలో ఐటీ రంగానికి పెద్ద ఊపు
- మంత్రి లోకేష్ మరో భారీ విజయం

5




## ప్రపంచం చూసేలా చేశారు



యోగా డే ఏర్పాట్లపై సీఎం టీంకు మోదీ అభినందన

3

## యోగా.. మన సంస్కృతి, సంపద

విశాఖలో సీఎం చంద్రబాబు నాయుడు

- వివరాలు 3 లో.

## అమ్మా.. మీరే నా బలం, సర్వస్వం

- నారా భువనేశ్వరికి మంత్రి లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు

7

టీడీపీ కేంద్ర కార్యాలయంలో

## భువనమ్మ జన్మదిన వేడుకలు

- భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

5



## విశాఖ.. రికార్డుల వేదిక

# నేడు యోగా డే

- సాగర నగరంలో సర్వం సిద్ధం
- గిన్నీస్ రికార్డ్స్ సాధించేలా 5 లక్షల మందితో యోగా
- ఆర్‌కే బీచ్ నుండి భీమిలి వరకు పకడ్బందీ ఏర్పాట్లు
- విశాఖ చేరుకున్న ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్



విశాఖపట్నం (చైతన్యరథం): అంతర్జాతీయ యోగా దినోత్సవాలకు సాగర నగరం విశాఖ ముస్తాబయింది. శనివారం జరిగే యోగా దినోత్సవానికి సర్వం సిద్ధమయింది. 22 ప్రపంచ రికార్డులు 2 గిన్నిస్ రికార్డులు నెలకొల్పేలా ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. విశాఖ ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం నుంచి భీమిలి వరకు 26 కిలో మీటర్లు పొడవునా అన్ని ఏర్పాట్లు చేశారు. 5 లక్షల మంది యోగాసనాలు వేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్, మంత్రి నారా లోకేష్ శుక్రవారమే విశాఖకు చేరుకున్నారు.

ప్రపంచ రికార్డులు తిరగరాసేలా విశాఖ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదయ్యేలా 5 లక్షల మందితో యోగాసనాలు వేయించనున్నారు. పెద్దఎత్తున జనం తరలిరావడంతో పాటు ప్రధాని నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఈ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రణాళికబద్ధంగా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. శనివారం ఉదయం ఆర్కేబీచ్ వద్ద 15 వేల మందితో యోగాసనాల కార్యక్రమంలో ప్రధానమంత్రి పాల్గొనే ప్రధాన వేదికను సిద్ధం చేశారు.

కాళీమాత విగ్రహం నుంచి భీమిలి వరకు సుమారు 26 కిలోమీటర్ల మేర మూడున్నర లక్షల మంది యోగసనాలు వేసేలా దారి పొడవునా గ్రీన్ మ్యాట్ పరిచారు. ఆర్‌కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు రోడ్లపై రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఎక్కడికక్కడ భారీ ఎల్‌ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేశారు. ఒకవేళ వర్షం పడినా యోగాకు ఇబ్బంది లేకుండా ఏయూ ప్రాంగణంలో జర్మన్ టెంట్ల కింద 15 వేల మంది యోగా చేసేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ప్రధానితో కలిసి యోగసనాలు వేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు శిక్షకులు, విశాఖ వాసులు చెబుతున్నారు.

ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చేవారు శుక్రవారం అర్ధరాత్రి నుంచే విశాఖ చేరుకుంటారు. శనివారం ఉదయం 5 గంటల కల్లా వారికి కేటాయించిన గ్యాలరీల్లోకి చేరుకోవాల్సిందిగా అధికారులు సూచించారు. ఎవరెవరు ఏయే గ్యాలరీల్లోకి వెళ్లాలో ఇప్పటికే కచ్చితమైన సూచనలు చేశారు. ఒక్కో గ్యాలరీలో వెయ్యిమంది చొప్పున 376 కంపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేశారు. ఎవరికి సూచించిన కంపార్ట్‌మెంట్లలోకి వారు మాత్రమే వెళ్లాలని అధికారులు స్పష్టం చేశారు.

### ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజలు గందరగోళానికి గురికాకుండా క్యూఆర్ కోడ్‌తో కూడిన సమాచారం అందుబాటులో ఉంచారు. ముందే రిజిస్ట్రేషన్ చేసుకోకపోయిన వారూ అక్కడికక్కడే రిజిస్ట్రేషన్ చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. ప్రతి ఒక్కరికీ యోగా మ్యాట్‌తోపాటు కిట్, వాటర్ బాటిల్, రెయిన్‌కోట్ ఇవ్వనున్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడ ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ప్రతి కిలోమీటర్‌కు ఒక అంబులెన్స్ అందుబాటులో ఉంచనున్నారు. ప్రతి కంపార్ట్‌మెంట్ లో ఒక శిక్షకుడు, ఇద్దరు పోలీసులు, వైద్య సిబ్బంది, ఒక సహాయకులు ఉండేలా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.

### యోగాసనాల్లో పాల్గొననున్న మోదీ, చంద్రబాబు, పవన్

ఆర్కే బీచ్‌లోని ప్రధాన వేదిక వద్ద శనివారం ఉదయం 6.25 గంటలకు యోగాంధ్ర-2025 కార్యక్రమం ప్రారంభమవుతుంది. రాత్రికి కలెక్టరేట్ వద్ద బస్సులో బస చేసిన సీఎం చంద్రబాబు ఉదయం 6.15 గంటలకు ఆర్కేబీచ్‌కు బయలుదేరతారు. ఐఎన్‌ఎస్ చోళ బస నుంచి ఉదయం 6.05 గంటలకు బయలుదేరి ప్రధాని మోదీ 6.25కు ఆర్కే బీచ్‌కు చేరుకుంటారు. ఆర్కే బీచ్‌లో ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు స్వాగతం పలుకుతారు. 6.30 నుంచి 7 గంటల వరకు అతిథులు ప్రసంగిస్తారు. చివరగా ప్రధాని మోదీ 15 నిమిషాలపాటు ప్రసంగిస్తారు. 7 గంటలకు ఆసనాలు ప్రారంభించి 7.45 వరకు నిర్వహిస్తారు. 7 గంటలకు ఆసనాలు ప్రారంభం కానున్నాయి. ప్రధాని మోదీ, గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, లోకేష్ సహా పలువురు రాష్ట్ర మంత్రులు, కేంద్రమంత్రులు ప్రతాప్ రావు, రామ్మోహన్‌నాయుడు, శ్రీనివాస్ వర్మ యోగాసనాలు వేస్తారు. ప్రధాన వేదిక వద్ద 50 దేశాలకు చెందిన రాయబారులు కూడా ఆసనాలు వేయనున్నారు. అతిపెద్ద కార్యక్రమం కావడంతో పదివేల మందితో భద్రతా ఏర్పాట్లు చేశారు. మరో 10వేల మంది అధికారులు నిర్వహణ బాధ్యతలు పర్యవేక్షిస్తున్నారు. 1300 సీసీ కెమెరాలను రెండు కమాండ్ కంట్రోల్ రూంలకు అనుసంధానం చేశారు. 40 డ్రోన్లతో పహారా కాయనున్నారు. సముద్రంలో 11 యుద్ధ నౌకలపై నేవీ సిబ్బంది యోగసనాలు వేయనున్నారు.





చైతన్యరథం

# ప్రపంచం చూసేలా చేశారు

## యోగా డే ఏర్పాట్లపై సీఎం టీంకు మోదీ అభినందన



విశాఖ (చైతన్య రథం): యోగాంధ్ర నిర్వహణకు సంబంధించి చేసిన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ భరత్‌తో ప్రధాని మోదీ మాటా మంతీలో పాల్గొన్నారు. ప్రపంచం ఏపీవైపు చూసేలా చేశారని మోదీ ప్రశంసించారు. యోగాంధ్ర ద్వారా సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నామని చంద్రబాబు.. ప్రధానితో అన్నారు. ఏపీ నాయకుల పనితీరు భేష్ అంటూ మోదీ ప్రశంసించారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి ఇవాళ సాయంత్రం విశాఖకు చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. శనివారం విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని, అక్కడ నుంచి నౌకాదళ అతిథిగృహానికి వెళ్లి రాత్రికి అక్కడే బసచేశారు. 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం ఆర్కే బీచ్ లో నిర్వహించే యోగాసనాల్లో పాల్గొంటారు. కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఉదయం 11.50 గంటలకు ఢిల్లీకి తిరుగు పయనమవుతారని సమాచారం.












## భువనేశ్వరి.. నా జీవితానికి వెలుగు

### జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన సీఎం చంద్రబాబు


అమరావతి(చైతన్య రథం):తన సతీమణి నారా భువనేశ్వరికి ముఖ్యమంత్రి చంద్ర బాబు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలి పారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. "భువనేశ్వరి ప్రేమే మా కుటుంబానికి బలం, పునాది. ప్రతి ఒడిదొడుకులలో నా పక్కనే ఉన్నారు. ఆమె నా జీవితానికి వెలుగు. భువనేశ్వరి నా జీవిత భాగస్వామిగా ఉన్నందుకు కృతజ్ఞుడిని. వ్యాపారం, దాతృత్వం.. ఇలా అన్నింట్లో ఆమె నాయకత్వం



మాకు స్ఫూర్తి" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## యోగా.. మన సంస్కృతి, సంపద

### విశాఖలో సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): యోగా మన సంస్కృతి, మన సంపద. శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించే యోగాను నిత్యం ఆచరిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. జూలై 21న యోగా డేను పురస్కరించుకుని శుక్రవారం విశాఖకు చేరుకున్న సీఎం చంద్రబాబు.. అక్కడ మీడియాతో మాట్లాడారు. 'యోగాను జీవన విధానంగా మలచుకుందాం. విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగా డే నుంచి దీనికి నాంది పలుకుదాం. ప్రధాని నరేంద్రమోదీ సమక్షంలో విశాఖ ఆర్కే బీచ్‌లో జరుగనున్న యోగా డేను గ్రాండ్ సక్సెస్ చేద్దాం. అలాగే రాష్ట్రంలో వాడవాడలా.. యోగా సాధనతో సరికొత్త రికార్డు సృష్టిద్దాం. వారసత్వంగా వచ్చిన యోగాను మనమంతా ఆచరించటంతో పాటు భవిష్యత్ తరాలకు అందిద్దాం' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

# మనం గర్వపడాల్సిన రోజు



- యావత్ దేశంతో పాటు ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసింది
- యోగాతో గిరిజన విద్యార్థులు చరిత్ర సృష్టించారు
- 25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేయడం వరల్డ్ రికార్డ్
- 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు
- ప్రధాని మోదీకి కానుకగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్
- ఇక అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి ఒకరోజు యోగా
- చంద్రబాబు నేర్పించిన క్రమశిక్షణ, పట్టుదలతోనే ఈ స్థాయికి
- విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో మంత్రి లోకేష్

విశాఖపట్నం (చైతన్యరథం): ఈ రోజు మనం గర్వపడాల్సిన రోజు.. యావత్ దేశంతో పాటు ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసింది.. ప్రపంచ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్యనమస్కారాలు చేసి చరిత్ర సృష్టించారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఈ నెల 21న, శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా విశాఖ ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో శుక్రవారం నిర్వహించిన యోగా కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిన్నీస్ రికార్డ్ సృష్టించేలా 25వేల మంది అల్లూరి జిల్లా గిరిజన విద్యార్థులు 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ..ఈ రోజు గిరిజన విద్యార్థులను చూస్తుంటే తనకు గుర్తుకువచ్చేది కమిట్‌మెంట్, పట్టుదల అన్నారు. 108 నిమిషాల్లో 108 సూర్యనమస్కారాలు మీరు చేసినప్పుడు మేం అందరం ఆశ్చర్యపోయాం. ఒక్క పిలుపుతో మీరంతా కష్టపడి దేశంతో పాటు ప్రపంచం మనవైపు చూసేలా చేసినందుకు ప్రభుత్వం తరపున మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## వరల్డ్ రికార్డ్

ఈ రోజు మనం గర్వపడాల్సిన రోజు. యావత్ దేశంతో పాటు ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసిన రోజు. ప్రపంచ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ రోజు మన గిరిజన విద్యార్థులు చరిత్ర సృష్టించారు. దాదాపు 25వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేయడం వరల్డ్ రికార్డ్. దీనిని శనివారం అధికారికంగా ప్రకటిస్తారు. ఇక్కడున్న పిల్లలందరికీ ప్రధాని మోదీ తరపున, ముఖ్యమంత్రి చంద్రబాబు తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకునే అవకాశం ఇవ్వాలని, ఎన్నడూ జరగని విధంగా చేసి చూపిస్తామని ప్రధానిని మన ముఖ్యమంత్రి కోరారు. దీంతో ఎన్నడూ లేనివిధంగా 5 లక్షల మంది శనివారం జరిగే యోగాంధ్రలో పాల్గొని గిన్నీస్ రికార్డ్ సృష్టించబోతున్నారని మంత్రి లోకేష్ ప్రకటించారు.

## చంద్రబాబు నేర్పించిన క్రమశిక్షణ, పట్టుదలతోనే ఈ స్థాయికి

యోగా అనేది కేవలం ఆసనాలు కాదు.. మన జీవన విధానం. మనందరికీ క్రమశిక్షణ నేర్పేది. నేను కూడా మీ వయసులో ఉన్నప్పుడు మా నాన్న చంద్రబాబు నాతో యోగా చేయించేవారు. ఉదయమే మేల్కోవాలంటే ఆయనను తిట్టుకునేవాడిని. ఆయన నేర్పించిన క్రమశిక్షణ, పట్టుదలతోనే ఈ రోజు నేను ఈ స్థాయికి వచ్చాను. అదే క్రమశిక్షణ, పట్టుదల మీ అందరిలో ఉంది. దీనిని మరువొద్దు. ఏ ఆశయాల కోసం మీరు ముందుకు వెళ్ళాలనుకుంటున్నారో ఆ ఆశయాల కోసం నడవండి. విజన్‌తో పనిచేయండి. మీరు ఏదైతే సాధించాలనుకున్నారో ఆ శక్తి మనలో ఉంది. మనం అందరం కలలు కనాలి. మన కుటుంబం, గ్రామం, మండలం, నియోజకవర్గం, రాష్ట్రం, దేశాన్ని మార్చాలనే కలలు కనాలి. అందుకోసం కష్టపడి పనిచేయాలి. పట్టుదలతో పనిచేయాలి. ఏ ఆశయం పెట్టుకున్నామో దానినిసాధించాలని కోరుతున్నా. ఈ కార్యక్రమం ఇంతగా విజయవంతమయ్యేలా కృషి చేసిన మంత్రి సంధ్యారాణిని సభాముఖంగా అభినందిస్తున్నా. ఇది ప్రారంభం మాత్రమే. విద్యార్థులు పట్టుదలతో సూర్యనమస్కారాలు చేయటంతో.. మా అందరిపై బాధ్యత మరింత పెరిగిందని మంత్రి లోకేష్ అన్నారు.

## అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి ఒకరోజు యోగా

జూన్ 21 తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి ఒకరోజు యోగా చేసేలా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ని కూడా నేను అభినందిస్తున్నా. ఏడాది కాలంగా విద్యార్థులతో అద్భుతంగా ప్రాక్టీస్ చేయించారు. మాస్టర్ కూడా పట్టుదలతో శిక్షణ ఇచ్చారు. ఈ రోజు విద్యార్థులు చరిత్ర సృష్టించారు. ఇందుకు విద్యార్థులందరికీ నా కృతజ్ఞతలు. ఈ రోజు మనం గర్వపడాల్సిన రోజు అని మంత్రి లోకేష్ అన్నారు.

## మోదీకి కానుకగా గిన్నీస్ రికార్డ్ ఇచ్చాం

ఆంధ్రులుగా మన కోరికలన్నీ ప్రధాని మోదీ తీరుస్తున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపారు. విశాఖకు రైల్వే జోన్ కోరితే ఇచ్చారు. ఆగిన ప్రజా రాజధాని అమరావతి పనులు తిరిగి ప్రారంభించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఎన్టీపీసీ లాంటి సంస్థలు కావాలని అడిగితే ఇచ్చారు. ఏపీ అన్నా, విశాఖ అన్నా ప్రధానికి చాలా ప్రేమ. ఏడాదిలో రెండోసారి ప్రధాని విశాఖ వస్తున్నారు. ఆయనకు ఒక కానుకగా మనం అందరం గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఇచ్చామని మంత్రి లోకేష్ చెప్పారు.

## దేవాన్ష్ గుర్తుకువస్తున్నాడు

మిమ్మల్నందరినీ చూస్తుంటే మా అబ్బాయి దేవాన్ష్ గుర్తుకువస్తున్నాడు. మీ అందరిలో ఉన్న క్రమశిక్షణ, పట్టుదలను దేవాన్ష్‌కు నేర్పించాల్సిన అవసరం ఉంది. మాస్టర్ ఇచ్చిన ఆదేశాలను క్రమశిక్షణ, పట్టుదలతో పాటించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి, దేశానికే దిశానిర్దేశం చేసినందుకు మంత్రి లోకేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, సీఎస్ విజయానంద్, యోగాంధ్ర నోడల్ అధికారి ఎం.టి.కృష్ణబాబు, అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# విశాఖకు కాగ్నిజెంట్

- ప్రపంచ స్థాయి ఐటీ/ ఐటీఈఎస్ క్యాంపస్ ఏర్పాటు
- రూ.1,583 కోట్ల పెట్టుబడులు
- 8 వేల మందికి ఉద్యోగాలు
- కాపులుప్పాడ వద్ద 21.31 ఎకరాల భూమి కేటాయింపు
- రాష్ట్రంలో ఐటీ రంగానికి పెద్ద ఊపు
- మంత్రి లోకేష్ మరో భారీ విజయం




విశాఖపట్నం (చైతన్యరథం): ఐటీ రంగంలో పెట్టుబడులకు దిగ్గజ కంపెనీలను ఒప్పించడంలో విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ మరో పెద్ద విజయం సాధించారు. విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలతో విశాఖ మరో సిలికాన్ వ్యాలీగా మారే అవకాశాలు స్పష్టంగా కనపడుతున్నాయి. మంత్రి లోకేష్ చొరవతో ఇప్పటికే విశాఖలో టీసీఎస్ భారీ క్యాంపస్ ఏర్పాటుకు సర్వం సిద్ధమయింది. ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ పర్యావరణ వ్యవస్థకు పెద్ద ఊపునిస్తూ మరో దిగ్గజ ఐటీ కంపెనీ విశాఖలో క్యాంపస్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. విశాఖపట్నంలో రూ.1,582.98 కోట్ల పెట్టుబడితో ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు కాగ్నిజెంట్ టెక్ సొల్యూషన్స్ ముందుకొచ్చింది. ఈ సంస్థ ఏర్పాటుతో దాదాపు 8000 ఉద్యోగాలు వస్తాయని అంచనా.

ఏపీలో ఐటీ క్యాంపస్ ఏర్పాటుచేసేందుకు మంత్రి నారా లోకేష్‌తో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో జరిగిన చర్చల్లో కాగ్నిజెంట్ సుముఖత వ్యక్తంచేసింది. ఆ తరువాత కూడా మంత్రి లోకేష్ పట్టువదలకుండా ప్రయత్నించి విజయం సాధించారు. ఈ క్రమంలో విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) కింద కాపులుప్పాడ వద్ద 21.31 ఎకరాల భూమి కావాలని కాగ్నిజెంట్ కోరింది. ఈ కంపెనీకి ఎకరా భూమిని 99 పైసల నామమాత్రపు ధరకే కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రపంచ స్థాయి ఐటీ/ ఐటీఈఎస్ క్యాంపస్‌ను స్థాపించడానికి సిద్ధంగా ఉన్నట్లు కాగ్నిజెంట్ వెల్లడించింది.

2029, మార్చి నాటికి వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించేలా ఈ కంపెనీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. మొత్తం ప్రాజెక్ట్‌లో 100 శాతం నిధులను కాగ్నిజెంట్ సొంతంగా సమీకరించుకోనుంది. విశాఖపట్నంలో క్యాంపస్ ఏర్పాటు.. ఆంధ్రప్రదేశ్ పట్ల కాగ్నిజెంట్ దీర్ఘకాలిక నిబద్ధతకు తిరుగులేని నిదర్శనంగా భావిస్తున్నారు. ఈపెట్టుబడి అభివృద్ధిచెందుతున్న ఐటీ కేంద్రంగా రాష్ట్ర ఖ్యాతిని మరింత దృఢంగా చాటిచెబుతోంది.

ఐటీ పెట్టుబడుల అభివృద్ధి కేంద్రంగా అభివృద్ధి చెందే క్రమంలో వైజాగ్‌కు కాగ్నిజెంట్ రావటం గొప్ప మైలురాయిగా లోకేష్ అభివర్ణించారు. రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడుల ఆకర్షణ, ముఖ్యంగా ఐటీ రంగంలో దిగ్గజసంస్థలను తీసుకొచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్న ఐటీ మంత్రి నారా లోకేష్‌కు కాగ్నిజెంట్ రాక.. మరో పెద్ద విజయంగా భావిస్తున్నారు.

మరోవైపు విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం దిగ్గజ సంస్థలను రప్పిస్తోంది. అందులో భాగంగా ఇటీవల టీసీఎస్ ఆపరేషన్స్ సెంటర్ ఏర్పాటు కోసం భూమిని కేటాయించింది. టీసీఎస్‌కు రుషికొండలో 21.6 ఎకరాలను కేటాయించింది. ఎకరాకు నామమాత్రంగా 99 పైసలకే లీజు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇటీవల సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. విశాఖలో ఏర్పాటు చేయబోయే కేంద్రంలో టీసీఎస్ రూ. 1,370 కోట్లు పెట్టుబడిగా పెట్టబోతోంది. దీని ద్వారా 12 వేల నుంచి 15వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించే అవకాశం ఉంది.



యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి విశాఖ చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగతం పలికిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.

## వేమూరి రాధాకృష్ణ ఆయురారోగ్యాలతో వర్థిల్లాలి

- మంత్రి లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): ఏబీఎన్, ఆంధ్రజ్యోతి సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణకి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల పక్షాన నిలిచే దమ్ము, వాస్తవాలను చూపించే ధైర్యం, నిజాలను నిర్భీతిగా ప్రసారం చేసే శక్తి ఆయన సొంతమన్నారు. రాధాకృష్ణ ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.



## టీడీపీ కేంద్ర కార్యాలయంలో భువనమ్మ జన్మదిన వేడుకలు

- భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను టీడీపీ కేంద్ర కార్యాలయంలో గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి భువనమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. నాడు అరాచక పాలనలో మహిళలు పడుతున్న కష్టాలకు చలించిపోయిన భువనమ్మ నిజం గెలవాలంటూ యాత్ర చేపట్టి.. ప్రజా నాయకుడు చంద్రబాబుకు వెన్నుదన్నుగా ప్రజలవద్దకు వెళ్లి ప్రజలను చైతన్యం చేశారన్నారు.

దాని ఫలితంగానే నిజం గెలిచి ప్రజలు నిలబడ్డారని.. అరాచక పాలనను పాతాళానికి తొక్కి కూటమికి పట్టం కట్టారన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల భద్రతకు పెద్దపీట వేస్తుందన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి, మహిళా సాధికారత కోసం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో మహిళలపై ఎన్ని దాడులు జరిగినా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నేడు ఆడబిడ్డలకు అన్నగా నిలిచిన... చంద్రన్న పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఏవీ రమణ, పర్చూరి కృష్ణ, ఎన్ఆర్ఐ వింగ్ రాజశేఖర్, ఎమ్



సత్యవాణి, శంకర్ నాయుడు, వేగుంట రాణి, వెంకట మహాలక్ష్మి, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.













# అమ్మా.. మీరే నా బలం, సర్వస్వం


**- నారా భువనేశ్వరికి మంత్రి లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు**



అమరావతి (చైతన్యరథం): తన మాతృమూర్తి భువనేశ్వరికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు, అమ్మ! మీరు నా బలం, నా మార్గదర్శి, మా కుటుంబానికి సర్వస్వం. మీ నిష్కల్మషమైన ప్రేమ, నిశ్శబ్దంగా మీరు నింపే ధైర్యం నన్ను ఎంతగా తీర్చిదిద్దాయో మాటల్లో వ్యక్తపరచలేను. మీరు నాలో నింపిన విలువలకు, ప్రతిరోజూ మా జీవితాల్లోకి మీరు తీసుకువచ్చే ఆప్యాయతల వెలుగులకు నేను ఎంతో కృతజ్ఞుడను. ఆరోగ్య,ఐశ్వర్యాలతో అమ్మ భువనేశ్వరి మరెన్నో సంతోషకర పుట్టినరోజులు జరుపుకోవాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.



ప్రపంచ యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు విశాఖ చేరుకున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి మంగళగిరి శాలువాతో సత్కరించారు. అనంతరం యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన పుస్తకాన్ని గవర్నర్‌కు మంత్రి లోకేష్ అందజేశారు.




# ఏపీ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల

**- ఎక్స్ వేదికగా ప్రకటించిన మంత్రి లోకేష్**

అమరావతి (చైతన్యరథం): ఏపీ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. శుక్రవారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈఫలితాలను సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విడుదల చేశారు. గణితం, భౌతిక శాస్త్రాలు, సాంఘిక శాస్త్రం, జీవశాస్త్రం, ఇంగ్లీష్ ఇలా మొత్తం ఐదు విభాగాల్లో 99.42శాతం అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మొత్తం 17,795 మంది పరీక్షకు నమోదు చేసుకోగా.. వారిలో 14,527 మంది అర్హత సాధించారని మంత్రి వెల్లడించారు.

ర్యాంక్ కార్డులను https://cets.apsche.ap.gov.in/EDCET/Edcet/EDCET_GetRankCard.aspxలో చూసుకోవచ్చు. ఈ వెబ్‌సైట్‌లో అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నెంబర్, హాల్‌టికెట్ నెంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి ర్యాంక్ కార్డును పొందవచ్చు. అలాగే మన మిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా కూడా ర్యాంక్‌కార్డులు పొందవచ్చు. ముందుగా ఏపీ వాట్సప్ నంబర్‌కు హాయ్ మెసేజ్ చేయాలి.. తరువాత సెలక్ట్ సర్వీస్‌లో విద్యాసేవలు ఆప్షన్‌ను ఎన్నుకోవాలి. అందులో ఏపీ ఎడ్‌సెట్ ఫలితాలపై క్లిక్ చేసి.. హాల్ టికెట్ నెంబర్, రిజిస్ట్రేషన్ నెంబర్‌ను ఎంటర్ చేసిన వెంటనే ఫలితాలు, ర్యాంక్ కార్డు వచ్చేస్తుంది. అర్హత సాధించిన అభ్యర్థులందరికీ మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఫలిస్తున్న సంస్కరణలు

- ప్రభుత్వ విద్య బలోపేతం
- మంత్రి లోకేష్ హర్షం



అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఏడాదికాలంగా తాము చేపడుతున్న సంస్కరణలు ఫలవంతం అవుతున్నందుకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం తూటిపాల గ్రామంలో ఒకేరోజు 9మంది విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లనుంచి ప్రభుత్వ పాఠశాలకు మారడం ప్రభుత్వ విద్యలో మార్పునకు నిదర్శనం. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్న మా లక్ష్యాన్ని సాకారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అభినందనలు. మీ అందరి సహకారంతో రాబోయే రోజుల్లో దేశంలోనే మేటిగా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ ఆవిష్కృతం అవుతుందని మంత్రి లోకేష్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు పత్రికలో వచ్చిన వార్తను జతజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.



అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు విశాఖ చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం మధ్యాహ్నం నగరంలోని పార్టీ కార్యాలయంలో ప్రజలను కలుసుకున్నారు. ఆయా సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు.























యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి విశాఖ చేరుకున్న విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌కు శుక్రవారం విమానాశ్రయంలో స్వాగతం పలికిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు.



















# ప్రజా ఉద్యమంగా యోగాంధ్ర

## ప్రధాని స్ఫూర్తితో అందరికీ ఆరోగ్య యోగం

యోగః చిత్త వృత్తి నిరోధః పతంజలి యోగ సూత్రాల్లోని ఈ మాటకు అర్థం.. యోగ అంటే చిత్త, వృత్తులను నిగ్రహించడమే. యోగ శాస్త్రానికి సర్వస్వం మనసు కాగా, ధర్మాచరణ నిర్వహణకు ఆధారం శరీరం. శరీరాన్ని, మనసును అదుపులో ఉంచి, ఆరోగ్యాన్ని, ఆయుష్షును, ఆత్మానందాన్ని పెంపొందించే సాధనం 'యోగ'. యోగః కర్మసు కౌశలమ్ అని భగవద్గీత కూడా చెబుతోంది. అంటే చేసే పనిలో నైపుణ్యాన్ని పెంచుకోవడమే యోగం అని దాని అర్థం. అంటే ఓ మనిషి పరిపూర్ణమైన ఆనందాన్ని అనుభవించాలన్నా, చేసే పనిలో నైపుణ్యాన్ని సాధించాలన్నా, దానికి సరైన సాధనం యోగ అన్నది నిర్వివాదాంశం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో, జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటిస్తూ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఫలితంగా 2015 జూన్ 21 నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవం అధికారికంగా ప్రారంభమై ఒక దశాబ్దాన్ని పూర్తి చేసుకొంది. ఈ సందర్భంలో 'ఒకే భూమి – ఒకటే ఆరోగ్యం' ఇతివృత్తంతో ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవం దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్నారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణంలో జరుగుతున్న యోగా దినోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రావడం తెలుగు వారందరూ గర్వించదగిన అంశం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో తెలుగు ఠీవిని మరోసారి దశ దిశల వ్యాప్తి చేయబోతున్నందుకు సంతోషంగా ఉంది.

2025లో ఒకే భూమి.. ఒకటే ఆరోగ్యం కోసం యోగా ఇతివృత్తంతో విశాఖ నగరంలో ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా సాగనున్న ఈ వేడుక కోసం ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. సాగర తీరంలో ఒకేసారి ఐదు లక్షల మంది యోగాసనాలు వేసేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఇప్పటి వరకూ నమోదైన అన్ని గిన్నిస్ రికార్డులను తిరగరాసేలా ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రదేశాల్లో యోగాసన కార్యక్రమాలు చేపట్టాం. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు ఇప్పటికే ఏర్పాట్లను, లెక్కించే విధానం కూడా పూర్తయింది.

యోగా దినోత్సవం రోజు మాత్రమే యోగ కార్యక్రమంలో పాల్గొని, ఆ తర్వాత యోగాను వదిలేస్తే లాభం ఉండదు. యోగా అంటే ఓ నిరంతర జీవన విధానం. ఇందులో శారీరక ఆసనాలు మాత్రమే కాదు, మానసికంగా మేలు చేసే ధ్యానం వంటివి కూడా ఉన్నాయి. యోగా దినోత్సవంలోని అంతరార్థం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే. 2025 యోగా దినోత్సవ ఇతివృత్తం కూడా అదే. ప్రపంచమంతా ఆరోగ్యంగా ఉండాలన్నది భారతదేశ సంకల్పం. అందుకు ఆంధ్రప్రదేశ్ వేదిక కావడం మన అదృష్టం. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో మన ప్రభుత్వం, ముఖ్యంగా వైద్య




ఆరోగ్య శాఖ, మరీ ముఖ్యంగా ఆయుష్ శాఖలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్ర ప్రజలకు ఆరోగ్య కానుక అందించాలనే ఉద్దేశ్యంతో పని చేశాయి. ఇదే స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలన్నది మా కోరిక. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తిని, సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని అందిపుచ్చుకుని ప్రతి యువకుడు యోగాంధ్ర ఉద్యమంలో భాగస్వాములు కావాలని తపన పడుతున్నారు. ఇది నిజంగా శుభ సూచకం.

యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా 2 కోట్ల మందిని భాగస్వాములను చేసే విధంగా ప్రభుత్వం తరఫున ఏర్పాట్లు చేశాం. ఇక్కడ మరో ఆసక్తికర అంశం ఏమిటంటే... ప్రభుత్వం ఈ కార్యక్రమం నమోదు కోసం 2 కోట్ల మందిని లక్ష్యంగా పెట్టుకోగా, అంతకు మించి 2.4 కోట్ల మంది నమోదు చేసుకున్నారు. ఆనందకరమైన, గర్వకారణమైన మరో అంశం ఏమిటంటే ఇప్పటి వరకూ యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడమే కాదు... అనేక అంశాల్లో అదనంగా 10 శాతం నుంచి రెట్టింపు శాతం వరకూ లక్ష్యాన్ని చేరుకోగలిగాం. యోగా ప్రజా ఉద్యమంగా రూపు దాల్చిందని చెప్పడానికి ఇదే నిదర్శనం. ఇప్పటికే 10 లక్షల మంది రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణ పొందుతున్నారు. వారికి శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు జారీ చేసి, యోగా కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకుపోతాం. ప్రత్యేకించి ఈ సారి పర్యాటక ప్రదేశాలను యోగ కార్యక్రమాల కోసం ప్రధాన లక్ష్యంగా ఎంపికచేశాం. మొత్తం 42 పర్యాటక ప్రదేశాలు ఎంపిక చేయగా, ఇప్పటికే పలు చోట్ల యోగాంధ్ర కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏక కాలంలో 1.29 లక్షల ప్రదేశాల్లో యోగా నిర్వహణ కార్యక్రమాన్ని చేపట్టాం. దేశంలో ఇప్పటి వరకూ ఏ రాష్ట్రం కూడా ఇలాంటి చొరవ తీసుకోలేదు. అంగన్ వాడీ కార్యకర్తలు, రైతులు, రక్షణ సిబ్బంది, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువత, వికలాంగుల కోసం ప్రత్యేక సెషన్‌లు ఏర్పాటు చేశాం. జైళ్ళలో కూడా యోగా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఓ అడుగు ముందుకు వేసింది. అన్ని వర్గాల ప్రజలతో పాటు ప్రత్యేకంగా వృద్ధులు, ట్రాన్స్‌జెండర్లను యోగాలో భాగస్వాములను చేస్తూ, ఆరోగ్యం ప్రాధాన్యతను తెలియజేస్తూ ఈ కార్యక్రమం ముందుకు సాగింది. ముఖ్యంగా యువతలో స్ఫూర్తి నింపే ఉద్దేశంతో అనేక చోట్ల 10–18 సంవత్సరాలు, 19–35 సంవత్సరాలుగా పోటీలు నిర్వహించాం. గతంలో ఉన్న అన్ని రికార్డులను తిరగరాసే విధంగా 25 వేల మంది గిరిజన విద్యార్థులతో 108 పర్యాయాలు సూర్యనమస్కారాలు నిర్వహించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుంది. ఇది కేవలం రికార్డు కోసం మాత్రమే కాదు... అన్ని వర్గాల ప్రజల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపడం కోసం కూడా. రికార్డు ద్వారా ఇదే స్ఫూర్తిని మరింత మంది యువతలో రగిలించడం కోసం. ఈ కార్యక్రమాలు నిర్వహించి ఆపేయకుండా, ఆ తర్వాత సర్వేలు నిర్వహించి, యోగా ద్వారా వారు పొందిన ప్రయోజనాలు, విజయగాథలను తెలుసుకోవడం ద్వారా మరింత మందిలో స్ఫూర్తిని నింపి, ఇంటింటికీ యోగా కార్యక్రమాన్ని తీసుకువెళ్ళాలన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తోంది. 2026 యోగా దినోత్సవం నాటికి కనీసం కుటుంబానికి ఒకరైనా యోగా నైపుణ్యం కలిగిన వారు ఉండాలన్నది ఈ కార్యక్రమ లక్ష్యం. ప్రజల్లో యోగా పట్ల అవగాహన కల్పించేందుకు, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. యోగా నేర్చుకోవాలనుకునే వారందరికీ ప్రభుత్వం వివిధ మార్గాల్లో సౌకర్యాలు కల్పిస్తోంది. ఇప్పటికే ఈ రంగంలో నిపుణులైన వారితో ఉచితంగా ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించేందుకు అనేక సంస్థలు ముందుకు రావడం ఆనందదాయకం. వారందరినీ ముందుగా అభినందిస్తున్నాను.

అంతర్జాతీయ యోగా దినోత్సవం – 2025 సందర్భంగా 10 సంవత్సరాల విజయాల్ని గుర్తు చేసుకుంటూ 10 ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాం.

యోగ సంగమం –యోగ బంధన్ – యోగ పార్కులు – యోగ సమావేశాలు – యోగ ప్రభవ – యోగ కనెక్ట్ – హరిత్ యోగ – యోగ అన్‌ప్లగ్డ్ – యోగ మహా కుంభ్ – సమ్యోగం... వంటి ఈ పది కార్యక్రమాలు యోగా చైతన్యానికి విశేషంగా దోహదపడ్డాయి.

2025 యోగా దినోత్సవ ఇతివృత్తమైన 'ఒకే భూమి – ఒకటే ఆరోగ్యం కోసం యోగ' శారీరక, మానసిక, పర్యావరణ శ్రేయస్సును పెంపొందించడంలో యోగా పాత్రను ప్రధానంగా ప్రస్తావిస్తున్నాయి. ఇప్పటి వరకూ శారీరక, మానసిక ఆరోగ్యం కోసం యోగా అనే విషయం మనందరికీ తెలిసిందే. అయితే పర్యావరణ స్పృహ కూడా యోగలో భాగమనే విషయం సుస్పష్టం. ప్రపంచ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలంటే శాంతితో కూడిన వాతావరణం అవసరం. ఈ విషయాన్ని కూడా ఈ ఏడాది ఇతివృత్తం స్పష్టం చేస్తోంది. వివేకానందుడు చెప్పినట్లు 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి కావాలి'. యోగ సాధన ద్వారానే యువతకు ఇవన్నీ సమకూరుతాయి. యోగా సాధన వల్ల శరీరం చురుగ్గా ఉండడమే కాదు, మనసు అదుపులో ఉంటుంది. ఫలితంగా మనం చేసే ప్రతి పని అద్భుతమైన ఫలితాలను ఇస్తుంది. యోగా ద్వారా ఆరోగ్యం లభిస్తుంది. ఆరోగ్యానికి మించిన భాగ్యం మరొకటి లేదు అన్నది ఆర్యోక్తి. భారతీయ సంస్కృతి తరతరాలుగా ఆచరిస్తున్న 'వసుధైక కుటుంబం – విశ్వమంతా ఒకటే కుటుంబం' అనే భావనను 'ఆరోగ్యం కోసం యోగా' అనే భావనతో ప్రపంచం స్ఫూర్తిగా తీసుకోవాలి. ఈ సందేశాన్ని అందించేందుకు తెలుగు నేల వేదిక కావడం ముదావహం. ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో యోగా ఓ మహా ఉద్యమం అవుతున్నందుకు, దానికి తెలుగు నేల సరైన వేదిక అయినందుకు తెలుగువారిగా గర్వ పడదాం. మనందరికీ ఇది ఎంతో స్ఫూర్తి దాయకం కూడా. ఈ స్ఫూర్తి ప్రపంచమంతా విస్తరించి శాంతి కాంతిగా ప్రకాశిస్తుందని ఆకాంక్షిస్తూ అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు.

**- వై.సత్యకుమార్**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి



# 7,099 మంది వైద్య సిబ్బంది బదిలీలు

- 5,200 మందికి తప్పనిసరి బదిలీలు
- అభ్యర్థనలతో 1899 మందికి స్థానభ్రంశం
- బదిలీ అయిన 379 మంది బోధనా సిబ్బంది
- ప్రక్రియలో ముగిసిన మొదటి అంకం
- మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షం
- ఈ నెలాఖరుకు 9,650 మంది ఏఎన్ఎంలు

అమరావతి(చైతన్యరథం): వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో శుక్రవారంతో తొలి దశ బదిలీలు పూర్తయ్యాయి. మొత్తం 7,099మంది వైద్యసిబ్బంది కొత్త స్థానాలకు బదిలీ అయ్యారు. ఇందులో వివిధ స్థాయిల్లో 5,200 మందికి ప్రస్తుతం ఉన్న చోట ఐదేళ్ల సర్వీసు దాటిన వారు తప్పనిసరిగా బదిలీ అయ్యారు. 1899 మందిని వారి అభ్యర్థనల మేరకు బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ రెండవ అంకంలో గ్రామస్థాయిలో పని చేసే 9,650 గ్రేడ్-3 ఏఎన్ ఎంలను ఈ నెలాఖరుకు బదిలీ చేస్తారు. గ్రామ,వార్డు సచివాలయాల విభాగం సమన్వయంతో ఈ బదిలీలను చేయాల్సి ఉన్నందున ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం జూన్ 30వరకు గడువునిచ్చింది.

**మంత్రి సత్యకుమార్ హర్షం**

పలు కారణాలతో క్లిష్టమైన భారీ బదిలీల ప్రక్రియను సజావుగా, వివాదరహితంగా నిర్వహించినందుకు వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ దిశగా వివిధ స్థాయిల్లో కృషిచేసిన అధికారులను మంత్రి అభినందిం చారు. గత బదిలీల ప్రక్రియలకు సంబంధించి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈసారి చేపట్టిన బదిలీలను నియమ నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించటానికి చేసిన కృషి మంచి ఫలి తాలను ఇచ్చిందని ఆయన తెలిపారు.

**అక్రమాలకు అడ్డుకట్ట... తొలిసారిగా**

గతంలో జిల్లా, జోనల్, రాష్ట్రస్థాయిలో జరిగే సిబ్బంది బదిలీలపై ఆయా స్థాయి అధికారులు నిర్ణయాలు తీసుకునేవారు. దీని వల్ల కిందిస్థాయి అధికారులు తీసుకునే నిర్ణయాలపై ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ లేక బదిలీలపై పలు ఆరోపణలు వచ్చాయి.ఈ నేపధ్యంలో...బదిలీల నిర్ణయాలకు సంబంధించి మంత్రిత్వశాఖలోని వివిధ విభాగాధిపతులు బాధ్యత వహించాలని, అవకతవకలను ఉపేక్షించమని మంత్రి స్పష్టం చేశారు. దీంతో పాటు జిల్లా, జోనల్ స్థాయిల్లో పాలనా సహాయక సిబ్బం దిలో పలువురు అదే స్థానాల్లో దీర్ఘకాలంగా పనిచేస్తూ అక్రమాలు, అవినీతికి పలుపడుతున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేప థ్యంలో ఒకేచోట



మూడేళ్లకు పైగా పనిచేసిన జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, అకౌంట్ ఆఫీసర్లు, ఆఫీసు సూపరింటెండెంట్లు వంటి వారిని వేరే చోటకు బదిలీ చేయాలని మంత్రి ఆదేశించారు. ఆ మేరకు మంత్రిత్వశాఖ జారీచేసిన బదిలీ విధివిధానాల్లో స్పష్టంగా పొందుపరిచారు. దీర్ఘకాలికంగా ప్రధాన పోస్టుల్లో పనిచేస్తూ ఆరో పణలకు గురైన కొందరు ఉన్నతాధికారులను మంత్రి బదిలీ చేయడం మరో విశేషం. ఒకేచోట ఐదేళ్లు పనిచేసి తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉన్న వారి వివరాలను, రెండేళ్లకు పైగా సర్వీ సు ఉండి బదిలీ కోరుకున్నవారి వివరాలను,వారివారి సీనియారిటీ లను, ఖాళీ స్థానాలను ప్రకటించి వాటిపై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించే దిశగా స్పష్టమైన విధానాలను మంత్రిత్వశాఖ ప్రక టించటంతో బదిలీల ప్రక్రియ సాఫీగా సాగింది

**ఐదేళ్లకు పైగా కొనసాగుతున్న 840 మంది**

మంత్రి ఆదేశాల మేరకు అధికారులు అందించిన సమాచారం ప్రకారం 840 వైద్య సిబ్బంది అదే చోట్ల ఐదేళ్లకు పైగా కొనసాగు తున్నారు. దీనికి కారణాలు కొంతమందికి ఆరోగ్య కారణాలు, ఉద్యోగులైన భార్యా భర్తలను ఒకే చోట ఉంచే ఉద్దేశంతో మినహా యింపు కల్పించారు. వీటితో పాటు గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు నియమాల మేరకు మినహా యింపు ఉంది.అయినా ఈ 840 మందికి సంబంధించి వారు ఏపి కారణాలతో అదేస్థానాల్లో కొనసాగు తున్నారో పూర్తివివరాలను త్వరలో తెలపాలని మంత్రి ఆదేశించారు.శుక్రవారంతో ముగిసిన మొదటి అంకం బదిలీ ప్రక్రియలో 60 మంది ప్రొఫెసర్లతో పాటు మొత్తం 379మంది కొత్త స్థానాలకు బదిలీ అయ్యారు.

---

# ఎవరి తలలు నరుకుతావ్..

# ఖబడ్దార్ జగన్‌రెడ్డి

మంగళగిరి(చైతన్యరథం): పొట్టేలు తలలు నరికినట్లు ఎవరి తలలు నరుకుతావ్? రౌడీలు, గుండాలు, గంజాయి బ్యాచ్‌లను వెనకేసుకొస్తూ తలలు నరికితే తప్పేంటంటావా? ప్రజలు ఇచ్చిన తీర్పుతో మతి భ్రమించి ప్యాలెస్‌లో టీవీలు పగులకొట్టుకుంటూ పిచ్చి పిచ్చిగా మాట్లాడుతావా? ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిం చేలా వ్యవహరిస్తావా? ఖబడ్దార్ జగన్‌రెడ్డి..కపట నాటకాలు కట్టిపెట్టాలని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో జగన్‌రెడ్డి తీరును దుయ్యబట్టారు. గత ఐదేళ్ల ఒక నియంతలా పరిపాలించి.. నేడు మళ్లీ అధికారం కోసం కులాలు, మతాలు, ప్రజలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడతావా? అసలు ప్రజా స్వామ్యం గురించి మాట్లాడే హక్కు నీకు ఉందా? నువ్వు గెలుస్తావని బెట్టింగ్ పెట్టి ఆ డబ్బులు కట్టలేక నాగమల్లేశ్వ రరావు ఆత్మహత్య చేసుకుంటే ఏడాది తరువాత పరామర్శకు వెళ్లి.. మరో ఇద్దరి చావుతో శవరాజకీయాలు చేస్తున్న నీవు.. దమ్ముంటే చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. గత ఐదేళ్లూ నువ్వు ఏమీ చేయలేదని చెప్పడానికి నేను సిద్ధమని సవాల్ విసిరారు. అధికా రం కోల్పోవడంతో జగన్‌కు మతి భ్రమించినట్లుంది. ఎర్రగడ్డలోనే, విశాఖ మానసిక ఆస్పత్రిలోనే చికిత్స చేయించాల్సి ఉంది. అసెం బ్లీకి రాకుండా, ప్రజల సమస్యలపై మాట్లాడకుండా.. కేవలం కుట్ర రాజకీయాలకు తెరలేపి తన పర్యటనలు చేస్తున్నాడు. రౌడీ మూకలు, గంజాయి మూకలను వెనకేసుకొస్తున్నాడు. వారి

- ప్రజాతీర్పుతో పిచ్చెక్కి మాట్లాడుతున్నావా?
- ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తావా?
- కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొడతావా?
- ఇద్దరు చనిపోతే పరామర్శించలేదేం
- ప్రజాస్వామ్యబద్ధంగా చంద్రబాబు పాలన
- కాబట్టే జగన్ బయట తిరుగుతున్నాడు
- అలుసుగా తీసుకుంటే రోడ్డెక్కలేవ్
- గత ఐదేళ్లూ ఏమి చేశావో చర్చకు సిద్ధమా?
- రేపో, ఎల్లుండో జైలుకు వెళ్లక తప్పదు
- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ధ్వజం




పరామర్శలకు వెళ్తున్నాడు. సత్తెనపల్లి పర్యటనకు 100 మందికి పర్మిషన్ ఉంటే వేలమందిని పోగేసి ఏ విధంగా నినాదాలు ఇప్పించాడో మనం చూశాం. తక్షణమే అధికారం కావాలి..ముఖ్య మంత్రి సీట్లో కూర్చోవాలి.. అరాచకం సృష్టించాలి.. అవినీతితో దోచుకోవాలనే లక్ష్యంతోనే జగన్‌రెడ్డి వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు.

**శాంతిభద్రతలకు విఘాతం**

అభివృద్ధి సంక్షేమంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే.. ప్రజా స్వామ్య హక్కులకు ఎక్కడా భంగం కలిగించకుండా కూటమి ప్రభు త్వం పాలన చేస్తుంటే.. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని అభాసు పాలుచేయాలని జగన్ రెడ్డి కుట్ర చేస్తున్నాడు. ఎక్కడికి వెళ్లినా అరాచకం, ఆటవికం, పోలీసులు, ప్రజల మీద దాష్టీకాలకు పాల్పడుతున్నాడు. నిన్న జరిగిన పర్యటనలో ఇద్దరు మరణిస్తే కనీసం వారిని పరామర్శించ డానికి కూడా వెళ్లలేదు. కూటమి ప్రభుత్వం రాక ముందు జరిగిన సంఘటనను తీసుకువచ్చి ప్రభుత్వానికి అంటగడుతున్నారు. తన సొంత బాబాయిని హత్య చేయించి ఆ నేరాన్ని మాఫీ చేయించు కోవడానికి జగన్ రెడ్డి పడుతున్న తిప్పలు అందరూ చూస్తున్నారు. పరిటాల రవి హత్య దగ్గర నుంచి అనేక హత్యల్లో సంబంధం ఉన్న జగన్ రెడ్డికి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు లేదు. ప్రజా స్వామ్యానికి విఘాతం కలిగిస్తూ అక్రమ విధానాలతో ముందుకు వెళ్తున్న జగన్‌కు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్న మైందన్నారు.

**ఐదేళ్లూ రైతులకు ఏమి చేశావ్?**

దోపిడీ డబ్బుతో విచ్చలవిడిగా న్యాయ వ్యవస్థను కూడా దెబ్బ తీసేలా వ్యవహరిస్తున్నాడు. ఎక్కడికి వెళ్లినా అలజడి సృష్టిస్తున్నా డు. అసలు గత ఐదేళ్లు రైతులకు ఏం చేశాడని జగ న రెడ్డి పొగాకు రైతుల పరామర్శకు వెళ్లాడు? నీటిపారుదల వ్యవస్థను నాశనం చేశాడు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వలేదు. కొన్న ధాన్యానికి డబ్బులు ఇవ్వలేదు? బడుగు బలహీన వర్గాలకు సంక్షేమం ముసు గులో అప్పులు తెచ్చి దోచుకోవడం తప్ప జగన్ చేసింది ఏమీ లేదు. తన అధికార దాహం కోసం రౌడీ మూకలను వెంటేసుకుని అలజడులు సృష్టిస్తున్నాడు. ఇదే విధానం కొనసాగితే ఎలా కట్టడి చేయాలో మాకు తెలుసు. కులాల పేరుతో మతాల పేరుతో విభ జించు పాలించు విధానంతో రెచ్చగొట్టి, మతాలను రెచ్చగొట్టి ఇష్టారాజ్యంగా సాగుతామంటే కుదరదని హితవుపలికారు. మా ఓపిక నశించి మా కార్యకర్తలు తిరగబడితే వైసీపీ మూకల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలి. మేము రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిపా లన చేస్తున్నాం. జగన్‌రెడ్డి చేసిన తప్పొప్పులను సరిచేసుకుంటూ ముందుకు సాగుతున్నాం. ఏం చేశాడని జగన్ రెడ్డికి ప్రజలు ఓట్లు వేయాలి? ఏ సమస్యపైన అయినా స్పందించాడా? ఒక్క ఉద్యోగమైనా ఇచ్చాడా? ఎవరికైనా ఉపాధి కల్పించాడా? ఐదేళ్లలో చేసింది ఒక్కటి లేదు.. ఉత్తుత్తి బటన్‌లు నొక్కడం తప్ప అని ధ్వజమెత్తారు.

**జగన్‌రెడ్డి ఒక దోపిడీదారు, పచ్చి దొంగ, ఛీటర్**

151 మందితో ప్రజలు అధికారం ఇస్తే, అరాచకం, మురా రాజకీయాలు చేశాడు, అవినీతి అక్రమాలను పెంచి పోషించాడు. లిక్కర్ స్కామ్‌లు, మైనింగ్ స్కామ్‌లు, ఆఖరికి టీటీడీ ధర్మాలను కూడా దోచుకున్నారు. పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేసి తప్పుడు కేసులతో మా నాయకులను జైల్లో పెట్టారు. ప్రజాస్వామ్యా న్ని, హక్కులను అణచివేశారు. ఉద్యోగులతో పాటు అందరిని మోసం, దగా చేశాడు. జగన్‌రెడ్డి వల్లే అనేకమంది దివాళా తీసిపో యారు..అప్పుల పాలయ్యారు..ఆత్మహత్యలు చేసుకున్నారు. దోపిడీ ఏదైనా ఉంటే తాను తన అనుచరులు మాత్రమే దోచుకున్నారు. జగన్‌రెడ్డి ఒక దోపిడీదారు, పచ్చి దొంగ, ప్రజలను మోసం చేసిన 420 ఛీటర్. ఇలాంటి జగన్ మళ్లీ లిక్కర్ స్కాం నిందితులు, ఎర్రచందనం దొంగలు, మైనింగ్ దోపిడీదారులను మంచి వారం టున్నాడు. జగన్‌రెడ్డి విధానం సరైనది కాదు. ప్రపంచ యోగాడేను ఘనం నిర్వహించేందుకు ప్రభుత్వం యత్నిస్తుంటే ఎలాగైనా అలజడులు సృష్టించేందుకు జగన్ యత్నిస్తున్నాడు. పెట్టుబడు లను అడ్డుకుంటున్నాడు. ఎవరైనా రాష్ట్రానికి ఆర్థికసాయం చేస్తా నంటే ముందుకు రావద్దంటున్నాడు. జగన్‌రెడ్డి బ్రతుకే అబద్ధాల బతుకు, అరాచకాలు అక్రమాలకు కేంద్ర బిందువు. జగన్‌రెడ్డి ఆటలు ఇక సాగనివ్వం. కనీసంగా వ్యవహరిస్తే, జగన్‌రెడ్డి బయు ట తిరగలేడు.. గత ఐదేళ్లు ఒక నియంతలా పరిపాలించి, నేడు మళ్లీ అధికారంకోసం యత్నిస్తున్నాడు. రౌడీ గ్యాంగ్, గంజాయి గ్యాంగ్‌లను రెచ్చగొడుతున్నాడు. కూటమి ప్రభుత్వం చెప్పినవన్నీ అమలు చేస్తుంది. ఎంతమంది ఉన్నా తల్లికి వందనం

చైతన్యరథం

# రక్తం మరిగిన క్రూరుడు జగన్‌రెడ్డి

- **పరామర్శ పేరుతో ఇద్దరి ప్రాణాలు తీశారు**
- **ఆయన రాజకీయాలకు అనర్హుడు**
- **ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర**
- **క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలు**




విజయవాడ(చైతన్యరథం): రాజకీయ లబ్ధి కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడు.. పరామర్శ కోసం వెళ్లి ఇద్ద రి ప్రాణాలు తీసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా భారీఎత్తున వేడుకలు నిర్వహించడం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఏడాది పాలనలో సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. తల్లికి వందనం పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలు చేశాం. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టులో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతు న్నాం. అత్యంత ప్రతిష్టాత్మకంగా పోలవరం, అమరావతి, బనకచర్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రాష్ట్రం లో జరుగుతున్న అభివృద్ధి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్ కుట్రలు చేస్తున్నాడని మండిపడ్డారు. ఏడాది క్రితం బెట్టింగ్ మాఫియా వేధింపుల కార ణంగా చనిపోయిన వ్యక్తి కుటుంబానికి పరామర్శ పేరుతో ఇప్పుడు అరాచకం సృష్టిస్తున్నాడు. పోలీసుల ఆంక్షలు ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రశాంతంగా బతికే పరిస్థితి లేకుండా చేసినందుకే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుం టే ప్రజలు నవ్వుకుంటున్నారు. సినిమాల్లో చంపారని సమాజంలో కూడా అలానే చేయాలని కార్యకర్తలకు చెప్పడం ఫ్యాక్షన్ మనస్త త్వానికి నిదర్శనమన్నారు. ఇలాంటి క్రూరమైన వ్యక్తులకు రాజకీయ క్షేత్రంలో ఉండే అర్హత లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# శ్రీవారి బంగారాన్ని దోచిన ఘనుడివి..

- **తిరుమల ప్రతిష్టను మంటగలిపావు**
- **భూమన విష ప్రచారం మానుకో**
- **చెవిరెడ్డికి పట్టిన గతే నీకూ పడుతుంది**
- **టీడీపీ ఉపాధ్యక్షుడు ఆనంద్ సూర్య ధ్వజం**



మంగళగిరి(చైతన్యరథం): తిరుమల మీద నిత్యం బురద జల్లు తూ ఏదొక అబాండాలు వేస్తూ వైసీపీ నేతలు తిరుమల ప్రతిష్టను మంటగలిపారని టీడీపీ ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య ధ్వజమెత్తారు. భూమన కరుణాకర్‌రెడ్డి తప్పుడు ప్రచారాలు చేయ డం మానుకోవాలని హితవుపలికారు. మంగళగిరి టీడీపీ కేం ద్ర కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో టీటీడీపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టారు. చైర్మన్‌గా ఉన్నప్పు డు తాళిబొట్ల కోసం టన్నుల కొద్ది బంగారాన్ని బొంబాయికి తీసు కెళ్లి అక్కడ కరిగించి ఎంత కొట్టేశారో కరుణాకర్‌రెడ్డే చెప్పాలని ప్రశ్నించారు. తరుగు, మరుగు పేరుతో ఎంత మరుగుపరచారో చెప్పాలని నిలదీశారు. దేవుడి సొమ్మును కూడా వైసీపీ ఈ వైసీపీ నేతలు ఇష్టానుసారంగా దోచుకున్నారని ధ్వజమెత్తారు. వైవీ సుబ్బా రెడ్డి అయితే ఆ దేవదేవుని ప్రసాదాన్ని ఓ స్వీట్ షాపులో అమ్మ కానికి పెట్టి కోట్లాదిమంది భక్తులు, హిందువుల మనోభావాలు దెబ్బతీశారు. టికెట్లు అమ్ముకుని సొమ్ములు చేసుకున్నారు. తిరుమ ల గదుల్లో మీ పోస్టర్లు అంటించుకున్నారు. ఇన్ని చెడ్డ పనులు చేసిన మీరు నేడు నంగనాచి మాటలు మాట్లాడుతున్నారు. వైసీపీ పాలనలో తిరుమల శ్రీవారికి చెందిన రూ.2 కోట్ల విలువైన తల నీలాలను మొదట మయన్మార్, అక్కడి నుంచి థాయ్‌ల్యాండ్ మీదు గా చైనాకు అక్రమంగా తరలిస్తుండగా అస్సాం రైఫిల్స్ పట్టుకున్న విషయం గుర్తుందా? అది మీకు సిగ్గ అనిపించలేదా? పింక్ డైమండ్ అంటూ చంద్రబాబుపై దుష్ప్రచారం చేసి అధికారంలోకి వచ్చాక కోర్టులో వేసిన పిటిషన్ వెనక్కి తీసుకున్నారు. మీ తప్పుడు ప్రచారాలు బయటపడ్డాయి. టీటీడీ ఫిక్స్‌డ్ డిపాజిట్ నిధులు రూ.5 వేల కోట్లు దారి మళ్ళించడానికి ప్రయత్నిస్తే హైకోర్టు బ్రేక్ వేసింది. టీటీడీలో అన్యమతస్థుల నియామకం, బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం, తిరుమల కొండపై అన్యమత గుర్తు, టీటీడీ వెబ్‌సైట్లో అన్యమత బోధనలు, భక్తుడికి అశ్లీల వెబ్‌సైట్ లింక్ పంపడం, దర్శనం, వసతి, అద్దె, టోల్, ప్రసాదాల ధరలు పెంచ డం వంటి అనేక ఘటనలతో తిరుమల పవిత్రతను దెబ్బతీశారు. నిబంధనలు తుంగలో తొక్కి శారద పీఠానికి అడ్డగోలుగా భూ కేటాయింపులు చేశారు. ముద్దులు పెట్టే స్వామీజీకి, ముద్దులు పెట్టించుకునే జగన్‌కు కలిపి అడ్డగోలుగా భూములు కేటాయించా రు. అనేక పాపాలు చేశారు. ఇన్ని పాపాలు చేసినందుకే 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పారు. కూటమి పాలనలో టీటీడీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తు న్నారు. వేద విద్యార్థులకు రూ.3000 భృతి ఇచ్చి వారి అభ్యున్న తికి సహకరిస్తున్న ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేస్తున్నారు. అనవసరంగా టీడీపీ, కూటమి ప్రభుత్వంపై బురద జల్లడం మాను కోవాలని హితవుపలికారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఏ గతి పట్టిందో భూమన కరుణాకర్‌రెడ్డికి కూడా అదే గతి పట్టనుందన్నారు. భూమన చేసిన అవకతవకలకు సమాధానం చెప్పక తప్పదు..వెంకన్న స్వామితో పెట్టుకున్న మీరు ఆ స్వామి ఆగ్రహానికి గురికాకతప్పదని స్పష్టం చేశారు.

### ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం

జగన్ తాను అధికారంలోకి వస్తే అందరికీ అమ్మఒడి ఇస్తానని చెప్పి ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తల్లికి వందనం అందరికి ఇచ్చాం. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు ఖతాల్లో నగదు జమ చేశాం.. ఇచ్చి హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే ప్రజలు కూటమి పాలనపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం నిర్విరామంగా అమలైతే తమకు పుట్టగతులు ఉండవని గ్రహించిన జగన్‌రెడ్డి తన రౌడీమూకలు, గంజాయి మూకలతో పరామర్శల పేరుతో అలజడులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారని మండిపడ్డారు. తల్లికి వందనంతో ప్రజలకు జరిగిన మేలును, యోగా మహాసంగమం కార్యక్రమాల నుంచి ప్రజలను పక్కదోవ పట్టించాలనే జగన్‌రెడ్డి కుట్రపూరితంగా పరామర్శల డ్రామా ఆడుతున్నాడని ధ్వజమెత్తారు.

## గురుకుల పాఠశాలల అభివృద్ధికి చర్యలు

# ఎక్కడా రాజీపడేది లేదు

**- ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రాజశేఖర్**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో గురుకుల పాఠశాలల అభివృద్ధికి ఎక్కడా రాజీపడకుండా చర్యలు చేపడుతున్నట్టు ఎడ్యు కేషనల్ వెల్ఫేర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ ఎస్.రాజశేఖర్ తెలిపారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాను సారం గురుకుల పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు శు క్రవారం ప్రకాశంజిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబోలులో పర్యటించారు. బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు.



మౌలి కవసతులు, హాస్టల్ గదులు, డైనింగ్ హాల్, తరగతి గదులను పరి శీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించి గురుకుల పాఠశాలలో ఉన్నత ప్రమా ణాలతో మంచి వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యల తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి పను ల్లో ఎక్కడా రాజీపడకుండా పనిచేయాలని సూచించారు.

# నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

**- తిరుపతిలో పేదలకు అన్నదానం**

**- పాల్గొన్న శాప్‌చైర్మన్ రవినాయుడు**

తిరుపతి(చైతన్యరథం): సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్, పేదల పెన్నిధి నారా భువనేశ్వరి జన్మదినోత్సవ వేడుకలు రుయా ఆసుపత్రి దగ్గం ఘనంగా నిర్వహించారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు.



# రికార్డు సాధించేలా 'యోగాంధ్ర'

●బీచ్‌రోడ్డులో 3.6 లక్షల మందితో యోగా

●29.8 కిలోమీటర్లు...326 కంపార్టుమెంట్లు

●పార్క్ హెూటల్ వరకు కంపార్టుమెంట్‌కు వెయ్యి మంది ఆసనాలు



విశాఖపట్నం (చైతన్యరథం): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం 'యోగాంధ్ర' పేరుతో నగరంలో నిర్వహిస్తున్న కార్యక్రమంతో గిన్నిస్ రికార్డు నెలకొల్పాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యత్నిస్తున్నాయి. ఇందుకోసం ఆర్‌కే బీచ్ నుంచి భీమిలి వరకూ 29.8 కి.మీ. పొడవున పచ్చటి తివాచీలు పరిచి యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లుచేశారు. ఒక్క బీచ్‌రోడ్డులోనే మొత్తం 3.6 లక్షల మందితో యోగాసనాలు వేయించాలనేది లక్ష్యం. ఇందుకోసం 326 కంపార్టుమెంట్లు పెట్టారు. ఆర్‌కే బీచ్ నుంచి పార్క్ హెూటల్ వరకూ ప్రతి కంపార్టుమెంట్‌కు కేవలం వేయిమందినే అనుమతిస్తారు. వీటిలో తర్ఫీదు పొందినవారు మాత్రమే యోగాసనాలు వేస్తారు. ఆ తరువాత వుడా పార్క్ నుంచి భీమిలి వరకూ మిగిలిన కంపార్టుమెంట్లను రెండు సైజుల్లో తయారుచేశారు. ఒక దాంట్లో 672 మంది, మరో దాంట్లో 1,350 మంది పడతారు. ఎవరు ఏ కంపార్టుమెంట్‌లోకి వెళ్లాలనేది వార్డు, గ్రామ సచివాలయాలతో మ్యాపింగ్ చేశారు. సచివాలయాల సిబ్బందికి వారిని తీసుకువెళ్లే బాధ్యత అప్పగించారు.

**ప్రతిచోట 30 మంది సేవకులు**

ప్రతి కంపార్టుమెంట్‌కు గెజిటెడ్ అధికారిని ఇన్‌చార్జిగా వేశారు. ఒక యోగా ఇన్‌స్ట్రక్టర్, ముగ్గురు యోగా డిమాన్‌స్ట్రేటర్లు, పది మంది వలంటీర్లు, తాగునీటి సరఫరాకు ఒక ఇన్‌చార్జి, ఆహారం సరఫరాకు ఒకరు, పర్యవేక్షణకు ఇద్దరు సూపర్‌వైజర్లు, శానిటేషన్‌కు నలుగురు, రెండు టాయిలెట్లకు ఒకరు చొప్పున క్లీనర్, ఒక ఏఎన్ఎం, ఒక ఆశ వర్కర్, నలుగురు కలాసీలను కేటాయించారు. వీరంతా ఆ కంపార్టుమెంట్‌లో ఆసనాలు వేసే వారికి సేవలు అందిస్తారు.

# రైతులకు అందుబాటులో రాయితీ విత్తనాలు

●కిలోలకు రూ.10 సబ్సిడీ పునరుద్ధరణ

●వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు చర్యలు

●శ్రీకాకుళంలో సిద్ధంగా 35 వేల క్వింటాళ్లు





శ్రీకాకుళం(చైతన్యరథం): వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు లకు ఖరీఫ్ సాగుకు ముందునుంచే ప్రణాళికతో రాయితీ విత్త నాలు సిద్ధం చేశారు. వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఖరీప్ పంట సాగు ప్రారంభమవుతున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా ముందుగానే అధికారులను సన్నద్ధం చేశారు. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో రెండు నెలల ముందు నుంచే సమీక్షలు నిర్వహించి ఖరీఫ్‌లో రైతులకు విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అచ్చెన్న చొరవతో విత్తన రాయితీని పునరుద్ధరించారు. ఇప్పటికే విత్తనాభివృద్ధి సంస్థ సేకరించిన 35 వేల క్వింటాళ్ల వరి విత్తనా లు రైతు సేవ కేంద్రాలకు తరలించారు. ప్రకృతి అనుకూలిస్తే వచ్చే నెల మొదటివారం నుంచి విత్తనాలు వేసుకునేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే నారుమడులను తయారు చేసే ప్రక్రియ గ్రామాల్లో ప్రారంభమైంది. ముందస్తు వర్షాలు కారణంగా ఖరీఫ్ పనులు ఊపందుకున్నాయి. ఏపీ సీడ్స్ ద్వారా నాణ్య మైన విత్తనాలు లభ్యమవుతున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రధానంగా రైతుల నుంచి వస్తు న్న డిమాండ్ ఆధారంగా ఎంటీయూ రకాలైన 1121, 1060, 1064, 1224 రకాల విత్తనాలు తీసుకుంటున్నారు. నాణ్యమై న విత్తనాలు అందించడం అత్యంత కీలకం. ఈ బాధ్య తను ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చేపట్టింది. అందులో భాగంగా 35 వేల క్వింటాళ్లు ఇప్పటికే సేకరించి రైతులకు అందుబాటులో ఉంచారు. ఖరీఫ్ సాగుకు విత్తనాలు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నారు.

**కిలోకు రూ.10 రాయితీ**

రైతులకు ఒక్కో కిలోకు రూ.10 రాయితీని ప్రభుత్వం ఇస్తుంది. రాయితీ అందేలా వ్యవసాయ మంత్రి చొరవ తీసుకు న్నారు. అందుకు తగ్గట్టుగా వ్యవసాయ అధికారులకు క్షేత్ర స్థాయిలో ఆదేశాలు ఇచ్చారు వచ్చే నెల తొలి వారంలోనే రైతు లకు విత్తనాలు పూర్తిస్థాయిలో సరఫరా చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ ఆదేశాల మేరకు ఇప్పటికే విత్తనాలను రైతు సేవా కేంద్రాల్లో సిద్ధం చేశారు. ఇప్పటికే కొన్నిరకాల విత్తనాలు రాయితీపై రైతులకు అందించామని అధికారులు తెలిపారు.

**ఇప్పటికే భూసార పరీక్షలు**

రాష్ట్రవ్యాప్తంగా భూసార పరీక్షలు నిర్వహించారు. రసాయనిక ఎరువులు తగ్గించుకోవాలన్నా భూమిలో పోషక విలువలు తెలుసుకోవడం ప్రధానం కావడంతో ఇప్పటికే ప్రభుత్వం చర్యలు తీసుకుని రాష్ట్రంలో పెద్దఎత్తున భూసార పరీక్షలు చేపట్టారు. వీటి ఫలితాల ఆధారంగా ఎరువులు వినియోగించడమే కాకుండా పంట పెట్టుబడి ఖర్చు కూడా తగ్గి దిగుబడి రాబట్టి అధిక ఆదాయం పొందేందుకు భూసార పరీక్షలు కీలకం మారనుంది.

**యంత్ర సామగ్రి పంపిణీ పునరుద్ధరణ**

ఇప్పటికే రైతాంగానికి అవసరమైన యంత్ర సామగ్రిని రాయి తీపై అందించే విధంగా వ్యవసాయ మంత్రి చొరవ తీసుకు న్నారు. ఈ పథకాన్ని పునరుద్ధరించి రైతులకు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. గత ఐదేళ్లలో విత్తనాలపై రాయితీతో పాటు, యంత్రాల పరికరాలు అందజేయడంలో ప్రభుత్వం నిర్ల క్ష్యం వహించింది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఏడాది ఆ పరిస్థితి రానివ్వకుండా చర్యలు తీసుకున్నారు. ట్రాక్టర్లు, దమ్ము సామగ్రి, ఇతర పనిముట్లు గ్రామాల్లో అందుబాటులోకి రావడం వల్ల సాగు పెట్టుబడి తగ్గుతుందని రైతులు భావి స్తున్నారు.

**గత ఐదేళ్లూ నాణ్యమైన విత్తనాలు లేవు**

గత ఐదేళ్లలో రైతులకు నాణ్యమని విత్తనాలు అందుబాటులో లేవు. ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి నష్టపోయిన సందర్భాలు ఉన్నాయి. నారుమళ్లలోనే పెద్దఎత్తున కేలి విత్తనాలు బయటపడి రైతులు ఇబ్బందులుపడ్డాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ మంత్రి ప్రత్యేక చొరవతో రైతుకు మేలు జరుగుతుంది. దీంతో ఆనందంగా ఉన్నాం. రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సంతోషాన్నిస్తున్నాయి.

**- గండు సురేష్, రైతు, శ్రీకాకుళం**



# ప్రజల అసవరాలకు అనుగుణంగా బస్సుల పెంపు



విశాఖపట్నం (చైతన్యరథం): ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచుతున్నామని రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ద్వారకా బస్ స్టేషన్‌లో సీఎంఆర్, స్టాల్స్ అసోసియేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ద్వారకా బస్ స్టేషన్‌ను సందర్శించినప్పుడు సీసీ కెమెరాలు ఏర్పాటుచేస్తే నేరాలను నియంత్రించవచ్చునని ప్రయాణికులు, పోలీసులు, మీడియా ప్రతినిధులు చెప్పారన్నారు. ఆ మేరకు వీటిని ఏర్పాటుచేసినట్టు వెల్లడించారు. విశాఖకు 100 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించామన్నారు. ప్రస్తుతం విశాఖలో 750 బస్సులు ఉన్నాయని, మరిన్ని పెంచుతామన్నారు. కార్యక్రమంలో విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేఎస్ బ్రహ్మానందరెడ్డి, విశాఖపట్నం రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ ఎం.సుధాబిందు, ద్వారకా బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పీబీఎంకె రాజు, పర్సనల్ ఆఫీసర్ జె.తిరుపతి, విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# సమన్వయంతో 'యోగాంధ్ర'ను విజయవంతం చేద్దాం

**● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



భీమిలి/ విశాఖపట్నం :భీమిలి నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత దిశానిర్దేశం చేశారు. శుక్రవారం టీడీపీ భీమిలి కార్యాలయంలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, జీవీ ఆంజనేయులు, అబ్బర్వర్లు, కూటమి నాయకులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. శనివారం నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గ నుంచి నిర్దేశించిన లక్ష్యం మేర 50 వేల మందిని పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. ఆరోగ్యంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సీఎం చంద్రబాబు నాయుడు యోగాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. విశాఖలో జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి అయిదు లక్షల మంది హాజరవుతున్నారని, వారందరికీ మ్యాట్, తాగునీరు, అల్పాహారం అందిస్తున్నామన్నారు. భీమిలికి కేటాయించిన కంపార్ట్ మెంట్లకు యోగా చేసే వారిని ఉదయం అయిదు గంటలకే చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... అధికారులు, కూటమి నాయకులు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఏర్పాట్లలో లోటు రానివ్వొద్దన్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తమకు అప్పగించిన లక్ష్యం మేర యోగాసనాలకు జన సమీకరణ చేస్తున్నామన్నారు. కూటమి నాయకులంతా సమన్వయంతో పనిచేస్తున్నామన్నారు.

# లోకేష్‌కు స్వాగతం పలికిన కిడారి శ్రావణ్



విశాఖపట్నం (చైతన్యరథం): విమానాశ్రయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్వాగతం పలికారు. విశాఖ జిల్లాలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ విమానాశ్రయానికి విచ్చేసిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి స్వాగతం పలికి అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి 25000 మంది విద్యార్థి విద్యార్థులను యోగాంధ్రా కోసం తీసుకువస్తున్నామని తెలిపారు. విద్యార్థుల అవసరాల కోసం తగు చర్యలు జాగ్రత్తలు తీసుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌తో కలిసి మాట్లాడడం జరిగిందని లోకేష్‌కు తెలిపారు.

# పార్వతీపురం ప్రజలు యోగాంధ్రలో భాగస్వాములు కావాలి

పార్వతీపురం (చైతన్యరథం): జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21న జరగనున్న యోగాంధ్ర కార్యక్రమానికి సమాయత్తం కావాలని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడుతూ.. 'అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం ఏడు గంటల నుంచి 8 గంటల వరకు విశాఖలో జరిగే యోగాంధ్రలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పాల్గొనున్నారు. అదే సమయంలో జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 3,150 వేదికల వద్ద యోగా కార్యక్రమం నిర్వహించాలి. ఇప్పటికే నమోదు చేసుకున్న 5.42 లక్షల మంది ఆ రోజు యోగాంధ్రలో పాల్గొనేలా అధికారులు చర్యలు చేపట్టాలి. ప్రజలతో పాటు మంత్రులు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములయ్యేలా చూడాలి' అని కోరారు.

# ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

- **గుండాలు, గంజాయి బ్యాచ్‌లను వెనకేసుకోవడం దారుణం : గోరంట్ల బుచ్చయ్యచౌదరి**



మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... 'ఖబడ్దార్ జగన్‌రెడ్డి.. పొట్టేలు తలలు నరికినట్లు ఎవరి తలలు నరుకుతావు? ప్రజల ఇచ్చిన తీర్పుతో మతిభ్రమించి ప్యాలెస్‌లో టీవీలు పగలగొట్టుకుంటూ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతావా?' అంటూ మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా వ్యవహరిస్తావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రౌడీలు, గుండాలు, గంజాయి బ్యాచ్‌లను వెనకేసుకొస్తూ తలలునరికితే తప్పేందంటావా?.. రాజారెడ్డి రాజ్యాంగంతో ప్రజలను వంచించి, హింసించిన నిన్ను ఏం చేయాలి' అని ప్రశ్నించారు. గత ఐదేళ్లు ఒక నియంతలా పరిపాలించి.. నేడు మళ్ళీ అధికారం కోసం కులాలు, మతాల, ప్రజలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడతున్నారంటూ విమర్శించారు. అసలు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు జగన్‌కు ఉందా అని అన్నారు. గత ఐదేళ్లు ఏం చేశావో దమ్ముంటే చర్చకు సిద్ధమా అంటూ జగన్‌కు సవాల్ విసిరారు. జగన్ గెలుస్తారని బెట్టింగ్ పెట్టి ఆ డబ్బులు కట్టలేక నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకుంటే సంవత్సరం తరువాత పరామర్శకు వెళతావా అంటూ నిలదీశారు. కూటమి ప్రభుత్వం రాక ముందు జరిగిన సంఘటనకు ప్రభుత్వానికి సంబంధం ఏంటన్నారు. జగన్ పర్యటనలో ఇద్దరు ఆ పార్టీ వాళ్లే చనిపోతే కనీసం పరామర్శించాడనికి కూడా వెళ్లలేదంటూ ఆగ్రహించారు. ఇకనైనా జగన్‌రెడ్డి కపట నాటకాలకను కట్టి పెట్టాలన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా చంద్రబాబు పాలన సాగిస్తున్నారు కాబట్టే జగన్ బయట తిరుగుతున్నారన్నారు. దీన్ని అలుసుగా తీసుకుంటే జగన్‌రెడ్డి రోడ్డెక్కే పరిస్థితి ఉండదని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి హెచ్చరించారు.

# యోగా దినోత్సవం దిగ్విజయం కావాలని ఎంపీ కలిశెట్టి సైకిల్ యాత్ర




శ్రీకాకుళం (చైతన్యరథం): జిల్లాలోని అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశాఖలో శనివారం జరగనున్న యోగా దినోత్సవం దిగ్విజయంగా జరగాలని సూర్య నమస్కారాలు చేశారు. అనివెట్టి మండపంలో యోగాసనాలు వేశారు. అనంతరం అరసవల్లి ఆలయం నుంచి విశాఖ ఆర్కే బీచ్ వరకు నుంచి సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా విశాఖపట్నంలో యోగా దినోత్సవం నిర్వహిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని భగవంతుడిని ప్రార్థించినట్లు చెప్పారు. దీంతో ప్రపంచ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు మంచి గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# తునిలో యోగాంధ్ర కార్యక్రమం... పాల్గొన్న యనమల దివ్వ

అన్నవరం (చైతన్యరథం): కాకినాడ జిల్లా తునిలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే యనమల దివ్య పాల్గొన్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వచ్చిన స్థానికులు, నాయకులతో గురువులు యోగాసనాలు వేయించారు. ధ్యానం చేయించారు. యోగా ప్రాధాన్యాన్ని వివరించారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులు రోజు యోగా చేయడంపై అవగాహన కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె అన్నారు.

# సన్న బియ్యం పండించేందుకు రైతులకు ప్రోత్సాహం ఇవ్వండి

**●రైస్ మిల్లర్లకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచన**



విజయవాడ (చైతన్యరథం): రైతులు ఖరీఫ్ సీజన్‌లో ప్రజలు కోరుకునే సన్న బియ్యం పండించేలా రైస్ మిల్లర్లు ప్రోత్సహించాలని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. విజయవాడ కానూరు సివిల్ సప్లై భవనంలో శుక్రవారం జరిగిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశంలో మంత్రి మాట్లాడారు. "రైతులకు లాభం చేకూరేలా, ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా మిల్లర్లు సమిష్టిగా పనిచేయాలి. దేశీయ వినియోగం మాత్రమే కాదు, బియ్యం ఎగుమతులు (ఎక్స్‌పోర్ట్) కూడా లక్ష్యంగా పెట్టుకుని మిల్లర్లు ముందుకు సాగాలి," అని మంత్రి మనోహర్ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల ఆహారపు అలవాట్లను దృష్టిలో పెట్టుకుని సన్న బియ్యం వినియోగాన్ని ప్రోత్సహిస్తోందని, అందుకే రైతులు ఆ దిశగా మొగ్గు చూపేలా రైస్ మిల్లర్లు కీలక పాత్ర పోషించాలని ఆయన తెలిపారు.

# జగన్ నేరపూరిత స్వభావం కలిగిన వ్యక్తి : ధూళిపాళ్ల



పొన్నూరు (చైతన్యరథం): మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డిపై ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం ఉదయం మీడియాతో మాట్లాడుతూ... జగన్ నేరపూరిత స్వభావం కలిగిన వ్యక్తి అని, క్రిమినల్ ముఖ్యమంత్రికి, అభివృద్ధి చేసే ముఖ్యమంత్రికి తేడా జగన్, చంద్రబాబుని చూస్తే తెలుస్తుందన్నారు. యువతను రెచ్చగొట్టి నేరాల వైపు ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. జగన్ హయాంలో పోలీసులపై ఒత్తిడి తెచ్చి టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. యువత ఏదైనా తప్పు చేస్తే ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని పొన్నూరు మండలం చింతలపూడిలో రైతులకు వ్యవసాయ డ్రోన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. శుక్రవారం ఉదయం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవసాయంలో సాంకేతికత వినియోగం తప్పనిసరిగా మారిందని అన్నారు. కూలీల కొరత అధిగమించేందుకు పరికరాలు, యాంత్రీకరణ అవసరమన్నారు. డ్రోన్ల వినియోగం ద్వారా రైతులకు పురుగు మందుల పిచికారిలో ఇబ్బందులు తప్పుతాయని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 80 శాతం రాయితీతో డ్రోన్లు ఇస్తున్నాయన్నారు. గ్రామంలో చదువుకున్న యువతకు డ్రోన్ల వినియోగంలో శిక్షణ ఇస్తున్నామన్నారు. తద్వారా వారికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. రైతులను బృందాలుగా ఏర్పాటు చేసి డ్రోన్లు అందిస్తున్నామని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పేర్కొన్నారు.

# యోగ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

**●ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన**



ఏలూరు, జూన్ 20: మారిన ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగం కావాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిత్యం ఉదయం పూట యోగాసనాలు సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతత లభిస్తుందని ఎంపీ వెల్లడించారు. ప్రస్తుత యాంత్రికరణ జీవితంలో దీర్ఘకాలిక రుగ్మతల నుంచి ఉపశమనం లభించడానికి యోగ దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఎంపీ తెలిపారు. నిపుణుల పర్యవేక్షణలోనే యోగాసనాల సాధన చేయాలని, తద్వారా ఆయువు ప్రమాణాలు పెంచుకోవాలని ఎంపీ సూచించారు. యోగ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించేలా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2014లో జరిగిన యూఎన్ ప్రసంగంలో చొరవ తీసుకున్నారని, దీనికి సంబంధించిన తీర్మానానికి ప్రపంచవ్యాప్తంగా విస్తృత మద్దతు లభించిందని ఎంపీ స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో 177 దేశాలు దీనికి మద్దతు ఇచ్చిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు. అనంతరం న్యూయార్క్, పారిస్, బీజింగ్, బ్యాంకాక్, కౌలాలంపూర్, సియోల్, ఢిల్లీతో సహా ప్రపంచవ్యాప్తంగా మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 21 జూన్ 2015న విజయవంతంగా నిర్వహించారని ఎంపీ తెలిపారు. ఇదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని చరిత్రలో నిలిపేలా విశాఖపట్నం వేదికగా ఏర్పాట్లు చేసిందని ఎంపీ పేర్కొన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎంపీ కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరు తమ వివరాలను ఈ క్రింద ఇచ్చిన సైట్లో నమోదు చేసుకోవాలని సూచించారు.

# గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సీఆర్డీఏ అనుమతి

**●ఎన్నికల మరో హామీని నెరవేర్చిన పెమ్మసాని**

**● పెమ్మసాని చొరవతో రూ.48 కోట్ల నిధులను మంజూరు చేసిన సీఆర్డీఏ**



గుంటూరు (చైతన్యరథం):గుంటూరు నగరాభివృద్ధికి మరో రూ.48 కోట్లు వచ్చి చేరాయి. ఎన్నికల హామీలో భాగంగా ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ఆయన ఇచ్చిన హామీ నెరవేరబోతోంది. ఆ దిశగా అడుగులు వేసిన గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవ కారణంగా ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్ - 3 రహదారి నిర్మాణానికి గాను రూ.48 కోట్ల నిధులను మంజూరు చేస్తూ సీఆర్డీఏ అనుమతులను శుక్రవారం జారీ చేసింది.

వివరాల్లోకి వెళితే పేరేచర్ల నుంచి పలనాడు వైపునకు ప్రయాణించేందుకు ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్ - 3 రోడ్డు ప్రధాన రహదారిగా ఉపయోగపడుతుంది. పల్నాడు నుంచి వచ్చే వాహనాలు, భారీ వాహనాలు గుంటూరు బయటనుంచి ప్రయాణించే విధంగా ఈ రహదారి డిజైన్ చేయబడింది. 2014 - 19 సమయంలో టీడీపీ ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించగా, పనులన్నీ పూర్తి కాగా సుమారు ఒకటిన్నర కిలోమీటర్ రహదారి నిర్మాణం పెండింగ్ పడింది. 2019 ఎన్నికల తరువాత రహదారి నిర్మాణం పూర్తిగా చతికిల పడింది. అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెమ్మసాని ఆ ప్రాజెక్టుపై తిరిగి దృష్టి పెట్టారు. కాగా పలుమార్లు ఇన్నర్ రింగ్ రోడ్డును అధికారులతో కలిసి పరిశీలించిన పిదప స్ట్రక్చరల్ నష్టపరిహారం చెల్లించాల్సిన పనులను, పెండింగ్లో ఉన్న రహదారి నిర్మాణ బాధ్యతను పెమ్మసాని తీసుకున్నారు. నివాసితులకు, ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్న ఆయన, నష్టపరిహారం బాధ్యతను గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులుకి అప్పగించారు. అనతి కాలంలోనే అక్కడ నివసించే వారికి రూ.6.73 కోట్లు నష్టపరిహారాన్ని చెల్లించడంలో పెమ్మసాని కృషి ఎంతైనా ఉంది. అనంతరం జిఎంసి నుంచి సీఆర్డీఏకు వెళ్లిన ప్రతిపాదనల నిమిత్తం సీఆర్డీఏ ఎగ్జిక్యూటివ్ కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలించి రూ.48 కోట్లను ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్ - 3 పెండింగ్ రహదారి నిర్మాణానికి కేటాయిస్తూ అనుమతులను మంజూరు చేసింది. ఈ యావత్ ప్రక్రియకు సహకరించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్రమంత్రి పి.నారాయణకి, సిఆర్డిఏ అధికారులకు, జిఎంసి అధికారులకు, నాయకులకు పెమ్మసాని ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



మంగళగిరి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు ఛైర్మన్ నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, మహిళలకు పంచి పెట్టారు. పెద్ద ఎత్తున హాజరైన మహిళలు నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సందడి చేశారు. పేద ప్రజలకు అండగా ఉంటూ తల్లి లాంటి ఆప్యాయతను చూపుతున్న నారా భువనేశ్వరి దేవుడు ఆశీస్సులతో ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి మాట్లాడుతూ... నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్ట్ ఛైర్మన్‌గా వేల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపడంతో పాటు హెరిటేజ్ సంస్థను విజయపథంలో నడిపి వ్యాపార రంగంలో మహిళలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల్ని ఆదుకోవడానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుండేలా చేస్తూ భువనేశ్వరి అందిస్తున్న సేవలు సదా ప్రశంసనీయమన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో మృతి చెందిన కుటుంబాలను నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా నారా భువనేశ్వరి ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు ఆయా కుటుంబాలకు పార్టీ అండగా ఉన్నారని భరోసా ఇచ్చారన్నారు. భువనేశ్వరి భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేయాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# పక్షపాతం లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం

**● గుంటూరు పశ్చిమలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

గుంటూరు (చైతన్యరథం): ఎటువంటి పక్షపాతం లేకుండా నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం 28వ డివిజన్‌లో రూ.1.కోటి34 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గవ్యాప్తంగా అన్ని డివిజన్లలో పనులు చేపట్టమని, వైసీపీ కార్పొరేటర్లు గెలిచిన చోట కూడా పక్షపాతం చూపకుండా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. 28వ డివిజన్‌లో ఇప్పటికే భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, డివిజన్‌లో ఉన్న పార్కును మున్సిపల్ లేదా ఎంపీ నిధులతో అభివృద్ధి చేసి ఈ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. గుంటూరు నగర మేయర్ కోవెల మూడి రవీంద్ర మాట్లాడుతూ... 28వ డివిజన్‌లో గడిచిన 5 ఏళ్ళ కాలంలో అభివృద్ధి కుంటుపడిందని, ఎమ్మెల్యే గళ్లా మాధవి గెలిచిన తరువాత కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో ప్రతి డివిజన్‌ను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవికి మున్సిపాలిటీ తరపున నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తెల్లగోర్ల అప్పారావు (ఏపీ యాదవ్), మదమంచి శ్రీనివాస్, మామిడి రామారావు, నల్లూరి శ్రీనివాస్, ఉండవల్లి సాంబశివరావు, రవి, పగడాల రాము తదితరులు పాల్గొన్నారు.



# యోగసాధనతో ఆయుర్దాయం పెరుగుతుంది

**●యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం... గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధిద్దాం**

**●యోగ సాధనలో ప్రపంచానికి విశ్వగురుగా భారత్ అవతరలించాలి : వీరంకి**



విశాఖపట్నం (చైతన్యరథం): యోగసాధనతో ఆయుర్దాయం పెరుగుతుందని, నేడు విశాఖపట్నంలో జరుగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంచేయాలని, యోగ సాదనలో ప్రపంచానికి విశ్వగురుగా భారత్ అవతరలించాలని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ఆకాంక్షించారు. నేడు విశాఖపట్నంలో భారీ ఎత్తున అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు సహా మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొననున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లలో భాగంగా విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం లో శాసనసభ్యులు గణబాబు ఆదేశానుసారం 58,59,60,61,62,63,40 వార్డులలో స్థానిక నాయకులతో కలిసి వీరంకి వెంకట గురుమూర్తి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని యోగా గురువులు పేర్కొంటున్నారన్నారు. ప్రతి నిత్యం తెల్లవారుజామునే నిద్ర లేచి రోజులో ఒక గంటపాటు యోగ సాధన చేయాలని, ఆలా చేయడం ద్వారా మంచి ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. మనం తీసుకునే శ్వాసను నియంత్రణ చేసి ప్రశాంతంగా ఉండగలిగిన నాడు మన ఆయుర్దాయం మరింత పెరుగుతుందని, హిమాలయాల్లో ఉన్న మహావతార బాబాజీ 5000 సంవత్సరాల వయస్సుతో నేటికీ జీవించి ఉన్నారంటే అదే యోగ మహిమ అని కొనియాడారు. హిమాలయ యోగులు టిబెటన్ పరిసర ప్రాంతాల్లో, ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం అయిన కాశీలో వందల సంవత్సరాలు వయసు ఉన్న యోగులు తిరుగుతూ ఉంటారని, యోగా చేయడం వల్ల మనలో క్రమశిక్షణ ఏర్పడుతుందని, ఎదుటి వ్యక్తితో ఎలా సంభాషించాలో ముందే మనకు తెలుస్తుందని, యోగ మన జీవన శైలిలో గొప్ప మార్పు వస్తుందన్నారు. మన అఖండ భారతావనిలో పతంజలి మహర్షి యోగ సూత్రాలను అద్భుతంగా చెప్పారని, అదేవిధంగా, యోగ పురుషుడు శ్రీకృష్ణ భగవానుడు కూడా యోగం గురించి అద్భుతమైన వివరణలు ఇచ్చారని, మనం తెలుసుకున్నది చాలా తక్కువ అని, తెలుసుకోవలసినది ఎంతో ఉన్నదని ప్రతి ఒక్కరూ యోగ విద్యను అభ్యసించి ఆరోగ్యవంతులై ఆనందంగా జీవించాలని, నేడు విశాఖలో జరిగే కార్యక్రమానికి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నారా లోకేష్ తదితరులు హాజరవుతున్నారన్నారు. 11 వ యోగా డే నీ విశాఖపట్నంలో నిర్వహించడం మన అదృష్టం అని, ఈ సందర్భంగా యోగాని చేద్దాం ఆనందకర జీవితాన్ని సాగిద్దామని, యోగా ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని అన్నారు. విశాఖపట్నంలో జరిగే ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు మూడు లక్షల మంది యోగాసనాల కార్యక్రమాల్లో పాల్గొంటారని, రాష్ట్రవ్యాప్తంగా లక్ష ప్రాంతాల్లో రెండు కోట్ల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని, 50 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు ఇస్తున్నారని, ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో నమోదు కావడం ఖాయమని అన్నారు.

# యోగాభ్యాస ఫలితాలు ప్రజలకు తెలియచేయండి : ప్రత్తిపాటి పుల్లారావు

**●మహిళలు యోగా విశిష్టత తెలుసుకోవాలి**



చిలకలూరిపేట (చైతన్యరథం): నిత్యం యోగాను అభ్యసించడం వల్ల శరీరంలో కలిగే మార్పులు.. ఫలితాల గురించి ప్రజలు తెలుసుకోవాలని, ముఖ్యంగా మహిళలు యోగాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ఆ విద్య యొక్క విశిష్టతను సామాన్యులకు అర్థమయ్యేలా వివరించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శుక్రవారం విశాఖలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు క్యాంప్ కార్యాలయంలో యోగాంధ్ర నిర్వహణపై మంత్రులు పార్థసారథి, సత్యకుమార్ యాదవ్‌లు, మాజీమంత్రి సుజయ్ కృష్ణ రంగారావు, ఛైర్మన్ ప్రణయ్ గోపాల్, అధికారులు.. స్థానిక వార్డు నాయకులతో నిర్వహించిన సమీక్షలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ... ఎప్పుడూ లేనివిధంగా ముఖ్యమంత్రి యోగాను ఎందుకింతగా ప్రజలకు చేరువచేయడానికి ప్రయత్నిస్తున్నారో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. సామాన్యులు.. ముఖ్యంగా మహిళలు యోగాపై ఆసక్తి పెంచుకొని ఆచరణలో పెడితే ప్రజల్లో దానిపై సహజంగానే ఆసక్తి కలుగుతుందన్నారు. అప్పుడే ప్రభుత్వం తలపెట్టిన యోగాంధ్ర లక్ష్యం నెరవేరుతుందని ప్రత్తిపాటి చెప్పారు. ఆరోగ్య పరిరక్షణకు యోగా ఎంతగా ఉపయోగపడుతుందో ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని, అప్పుడే భారతీయ సంప్రదాయ విద్యకు నిజమైన సార్థకత లభిస్తుందన్నారు.

# యోగాంధ్ర వేడుకల విజయవంతంలో సమన్వయమే కీలకం: చీఫ్ విప్ జీవీ

**● యోగాంధ్ర విజయవంతంపై భీమిలి నాయకులు, అధికారులకు దిశానిర్దేశం**



విశాఖపట్నం (చైతన్యరథం): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తలపెట్టిన యోగాంధ్ర-2025 విజయవంతం కావడంలో సమన్వయమే కీలకంగా నిలవబోతోందన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. రాష్ట్రంలోని 2కోట్ల మంది ప్రజలను యోగాలో భాగస్వామ్యం చేయాలనే భారీ లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమం కావడం అదేస్థాయిలో జన సమీకరణ, వారి సన్నద్ధతను చేపట్టడం అని తెలిపారు. శుక్రవారం భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, అధికారులతో సన్నాహక సమావేశం జరిగింది. అధిష్ఠానం నియమించిన నియోజకవర్గం యోగా పరిశీలకులు జీవీ ఆంజనేయులు, మంత్రి సవిత, స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ విశాఖలో యోగా చేయబోతున్న 5లక్షలమందిలో 72వేల మంది ఈ ఒక్క నియోజకవర్గం నుంచే రానున్నారని తెలిపారు. అందుకోసం అన్ని వార్డుల నుంచి జన సమీకరణ జరుగుతోందని, వార్డు సచివాలయాల నుంచి వాహనాలు బయలుదేరతాయని చెప్పారు. ఇంత భారీ సంఖ్యలో యోగా చేయడానికి వస్తుండడంతో వారి కోసం అదేస్థాయిలో అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వారిని సమన్వయం చేసు కోవడంలోఅన్ని విభాగాల అధికారులు పరస్పర సహకారంతో సమర్థంగా పనిచేయాలని సూచించారు.

# జగన్‌రెడ్డి వ్యాఖ్యలు అతనిలోని అభద్రతాభావాన్ని తెలియజేస్తున్నాయి : దేవినేని ఉమా



విశాఖపట్నం (చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి మీడియాతో మాట్లాడిన మాటలు తన అసహనాన్ని, అభద్రతాభావాన్ని తెలియజేస్తున్నాయని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందు నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకుంటే సంవత్సరం తరువాత పరామర్శకు వెళ్లి కులాలను రెచ్చగొట్టడం దారుణమన్నారు. తెనాలిలో గంజాయి బ్యాచ్‌తో, పొదిలిలో అరాచక శక్తులతో అల్లర్లు సృష్టించారని, అరాచక ర్యాలీ, పైశాచిక ప్రవర్తనతో ఇద్దరు చనిపోయారు వారిని పరామర్శించ లేదన్నారు. పైగా వైసీపీ పిల్ల సైకోలు నరుకుతాం.. చంపుతాం.. తొక్కిపడేస్తాం.. అని జనాల్ని బెదిరించడం దుర్మార్గమన్నారు. ఏదాది కాలంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక జగన్ పచ్చిపట్టిన ప్రవర్తిస్తున్నారని అన్నారు. 2019–24 జగన్ పాలనా సమయంలో గంజాయి, డ్రగ్స్, నాసిరకమైన మద్యం, హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులు, సోషల్ మీడియాలో బూతులు, స్త్రీ లపై దాడులు వంటివి చేసి, ఒక తరం భవిష్యత్ పొట్టన పెట్టుకున్నారని దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు.

## జగన్..రాజకీయాలకు అనర్థం, సమాజానికి హానికరం

### మీడియాతో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

కోట, (చైతన్యరథం): జగన్ రెడ్డి చుట్టుపక్కల ఉండే గ్యాంగ్ మొత్తం కేసుల ఊబిలో కూరుకుపోయిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తిరుపతి జిల్లా కోటలో మీడియాతో మాట్లాడారు. లిక్కర్ స్కామ్, అక్రమ మైనింగ్, పరీక్షల్లో అక్రమాల కేసుల్లో అడ్డంగా బుక్కయిపోతున్నారన్నారు. ఇవన్నీ చూసి దిక్కుతోచని స్థితిలో జగన్ రెడ్డి విచిత్రంగా వ్యవహరిస్తున్నాడన్నారు. రెంటపాళ్లలో నాగ మల్లేశ్వరరావు కుటుంబానికి పరామర్శ పేరుతో హడావుడి చేశాడన్నారు. వైనాట్ 175 అని జగన్ రెడ్డి ఇచ్చిన హైప్ తో



నాగమల్లేశ్వరరావు బెట్టింగులు కట్టి పోగొట్టుకున్నాడన్నారు. నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నది కూడా జగన్ రెడ్డి సీఎంగా కొనసాగుతున్న సమయంలోనే అన్నారు.ఆయన ఆత్మహత్యకు టీడీపీ వాళ్లు కారణమని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.రపారపా నరికేస్తామంటే సినిమా డైలాగులని, తప్పులేదని సమర్థించుకుంటాడన్నారు. పోలీసు ఆంక్షలను ఉల్లంఘించి కాన్వాయ్‌తో వెళ్లి రెండు ప్రాణాలను బలితీసుకున్నాడన్నారు. టీడీపీ వాళ్లను రపారపా అంటున్నాడో.. నమ్ముకొన్నోళ్లను చంపేస్తున్నాడో అర్థం కాదన్నారు. ఇంత ఘోరమైన రాజకీయ నాయకుడిని ఎక్కడా చూడలేదన్నారు. జగన్ రెడ్డి లాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండటం దురదృష్టకరమని, అంతకుమించి సమాజానికే హానికరమని అన్నారు. రపారపా నరికేస్తామన్న వారిని నాయకుడే సమర్థించిన తర్వాత వైసీపీ కేడర్ అదే ధోరణి కొనసాగిస్తే సమాజం పరిస్థితి ఏంటన్నారు.ప్రజలు ఇవన్నీ చూశాకే ఆయన్ను 11 సీట్లకు పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. శాసనాలు చేయమని సభకు పంపితే అసెంబ్లీకి ఎగ్గొట్టి తిరుగుతున్నాడన్నారు.

## పదేళ్లలో ప్రపంచాన్ని చుట్టేసిన భారత యోగా

ఒంగోలు, (చైతన్యరథం): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఒంగోలు నగరంలోని మినీ స్టేడియంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్ధన్ రావుతో పాటు, కలెక్టర్ అన్సారీయా, ఎస్పీ దామోదర్, శాసనసభ్యులు విజయ్ కుమార్, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్దన్ రావు మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. గత పదేళ్లుగా యోగా కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపడం మనందరికీ గర్వకారణమన్నారు. అంతేకాకుండా యోగా సమగ్రమైన, ప్రశాంతమైన సంతృప్తికరమైన జీవనశైలి వైపు మనకు మార్గనిర్దేశం చేస్తుందన్నారు. శారీరకంగా, మానసికంగా కీలకమైన పాత్ర పోషిస్తారన్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో యోగా ఒక శక్తివంతమైన సాధనమన్నారు. యోగా ద్వారా మనం స్వావలంబన, అభివృద్ధి చెందిన భారతదేశం అనే మన జాతీయ సంకల్పాన్ని మరింత బలంగా, వేగంగా సాధించ గలుగుతామన్నారు. అందరం కలిసి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.



## గురుకుల పాఠశాలల అభివృద్ధికి రాజీలేని కృషి

### ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్.రాజశేఖర్

ఒంగోలు, (చైతన్యరథం): రాష్ట్రంలో ఉన్న గురుకుల పాఠశాలల అభివృద్ధికి ఎక్కడా రాజీపడకుండా చర్యలు చేపడుతున్నట్టు ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్.రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్



ఆదేశానుసారం గురుకుల పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ఎస్.రాజశేఖర్ శుక్రవారం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబోలు గ్రామంలో పర్యటించారు. అక్కడ ఉన్న ఆంధ్రప్రదేశ్ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాల మౌలిక వసతులు, హాస్టల్ గదులు, డైనింగ్ హాల్, తరగతి గదులు తదితర ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించి గురుకుల పాఠశాలలో ఉన్నత ప్రమాణాల విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యల తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా పనిచేయాలని ఆయన సూచించారు.

## అభివృద్ధిలో ఆదర్శంగా దర్శి

### టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెల్లడి

దర్శి, (చైతన్యరథం): పట్టణంలో శుక్రవారం హైపవర్ లైట్స్, సైడ్ కాలువల నిర్మాణం, అభివృద్ధి పనులను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ లైట్లు, పచ్చదనం, పార్కుల అభివృద్ధి చేపట్టామన్నారు. పెద్దల సహకారంతో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దుతానన్నారు. పోలీసులపై దాడులు, మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, రెచ్చగొట్టే ఫ్లెక్సీలు కుల మతాల మధ్య తగాదాలు ఇంకా జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తున్నారు. ప్రజా విశ్వాసం కోల్పోయి కనీసం ప్రతిపక్ష హోదా లేకపోయినా ఆయనలో ఎలాంటి మార్పు రాకపోవడం చాలా బాధాకరమన్నారు. దర్శి ప్రాంతంలో గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లే దిశగా 100 కోట్లకు పైగా నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి– సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, ఏఈ శ్రీనివాస్, కౌన్సిలర్ పసుపులేటి శేషమ్మ, దత్తాత్రేయ, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## ఘనంగా భువనమ్మ పుట్టినరోజు వేడుకలు

### పాల్గొన్న టీడీపీ ఇన్చార్జి, టీడీపీ కార్యకర్తలు

యర్రగొండపాలెం, చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఛైర్మన్, స్వర్గీయ ఎన్టీఆర్ ముద్దుల తనయ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు పాల్గొని కార్యకర్తలకు కేక్ కట్ చేసి తినిపించారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కాకర్ల ఆధ్వర్యంలో...

వింజమూరు, (చైతన్యరథం): దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కుమార్తె, ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ తల్లి, నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.







పొదుపు ఆర్పీలకు ట్యాబ్లను పంపిణీ చేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ

## అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన

### టీడీపీ కార్యకర్తల సమావేశంలో చర్చ

మార్కాపురం, (చైతన్యరథం): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిఆదేశాల మేరకు పొదిలి పట్టణ మండల కార్యకర్తల సమావేశం పొదిలి పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యోజకవర్గ పరిశీలకులు కనుమూరి బాజీ చౌదరి హాజరయ్యారు. కార్యకర్తలకు భవిష్యత్తులో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.



## పామూరులో ప్రశాంతంగా టీడీపీ సమావేశం

### పరిశీలకులుగా కపిల్ బాషా

పామూరు, (చైతన్యరథం): మండల తెలుగుదేశం పార్టీ పరిశీలకులు స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ యస్.కె కపిల్ బాష స్థానిక మండల టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు. తదుపరి నుచ్చుపోత గ్రామపంచాయతీలో సమావేశం జరిగింది.





కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణంలో, ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ అధినేత కంచర్ల రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్

# సొంత బాబాయ్‌ని రప్పా రప్పా కోసింది చాల్లేదా

**కార్యకర్తలను కూడా రెచ్చగొడుతున్నావాజగన్ రెడ్డిపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే పరిటాల, రాప్తాడు నియోజకవర్గ టీడీపీ సంస్థాగత ఎన్నికల కమిటీ సమావేశం, పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు ఉంటాయన్న పరిశీలకులు, తమ కోసం పని చేసిన వారిని ప్రాణం ఉంతవరకు మరచిపోమన్న సునీత**

రాప్తాడు, (చైతన్యరథం): సొంత బాబాయ్ ని బాత్ రూంలో రప్పా రప్పా కోసింది చాలక ఇప్పుడు కార్యకర్తలను కూడా రెచ్చగొడుతున్నాడంటూ వైసీపీ అధినేత జగన్ రెడ్డిపై ఎమ్మెల్యే పరిటాల సునీత విరుచుకుపడ్డారు. రామగిరి మండలం నసనకోట తిరుమల దేవర దేవస్థానంలో రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల నియామక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు పరిశీలకులు ఆదోని కృష్ణమ్మ, మస్తాన్ యాదవ్, మంగలి ఆదినారాయణలు పాల్గొన్నారు. ఈసమావేశానికి ఆరు మండలాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అన్ని మండల, గ్రామ స్థాయి నాయకులతో చర్చించి.. కేవీఎస్, బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జీలు నియామకం చేపట్టారు. అన్ని పదవులకు ఏకగ్రీవంగా ఎంపిక జరిగింది. ఆత్మకూరు మండల అధ్యక్షునిగా బోయ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా నరసింహ చౌదరి, అనంతపురం రూరల్ మండల అధ్యక్షునిగా జింకా సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా శెక్షావలి నాయుడు, రాప్తాడు మండల అధ్యక్షునిగా కురుబ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శిగా దగ్గుబాటి శ్రీనివాసులు, కనగానపల్లి మండల అధ్యక్షునిగా యాతం పోతలయ్య, ప్రధాన కార్యదర్శిగా పతకమూరి ఆంజనేయులు, రామగిరి మండల అధ్యక్షునిగా కురుబ సుధాకర్, చెన్నేకొత్తపల్లి మండల అధ్యక్షులుగా ముత్యాల రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముత్యాలప్పను ఎంపిక చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో పార్టీ నాయకులు,



కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. రాప్తాడు నియోజకవర్గం మిగిలిన నియోజకవర్గాలకు భిన్నం అని.. ఇక్కడ సైకో ప్రకాష్ రెడ్డి సోదరులు ప్రజల్ని, పార్టీ కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులు పెట్టారన్నారు. చివరకు మహిళలని కూడా చూడకుండా కేసులు పెట్టించారన్నారు. ఎవరైనా మాట్లాడితే కేసులు లేదంటే దాడులు చేసే వారన్నారు. చాలా మంది సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని కూడా పార్టీ కోసం నిలబడ్డారన్నారు. అలాంటి వారిని ప్రాణం ఉన్నంత వరకు మర్చిపోమన్నారు. చాలా గ్రామాల్లో పార్టీ కోసం పని చేసే వారికి ఆర్థికంగా లబ్ది చేకూరే విధంగా కొన్ని పనులు చేశామన్నారు. ఇంకా చాలా మందికి చేయాల్సి ఉందని ఇటీవల కాలంలో వైసీపీ నాయకులు నియోజకవర్గంలో చేస్తున్న అలజడులు, దుష్ప్రచారాలను ఖండించడంలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. వైసీపీని తిప్పికొట్టాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. టీడీపీలో ఉంటూ వైసీపీతో దోస్తీ చేస్తున్నారని.. వారి మధ్య బంధుత్వం ఉంటే అది వేరు కానీ.. పార్టీ పరంగా కుమ్మక్కై రాజకీయాలు చేస్తే చర్యలు తప్పవన్నారు. తాము తప్పు చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దండిస్తారని, అలాగే మీరు తప్పు చేస్తే దండించాల్సిన బాధ్యత మాపై ఉందని అన్నారు. రెండు రోజుల క్రితం వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యల మీద ఎమ్మెల్యే సునీత తీవ్రంగా స్పందించారు. వైసీపీ అధికారంలోకి వస్తే గంగమ్మతల్లి జాతరలో పొట్టేళ్ల తలలు నరికినట్టుగా రప్పా రప్పా నరుకుతామంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన మాటలు ఇవేనా అంటూ నిలదీశారు. వైసీపీ కార్యకర్తలు ఈ వాఖ్యలతో రెచ్చిపోయి ఏమైనా చేస్తే టీడీపీ నాయకులు కూడా ప్రతి దాడులు చేస్తారని.. అప్పుడు అందరి మీద కేసులు పడతాయన్నారు. అమాయకమైన కార్యకర్తల్ని జైళ్లు, కోర్టుల చుట్టూ తిరిగేలా చేస్తారా అంటూ మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీరియస్‌గా తీసుకోవాలని.. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించకపోతే సమాజంలో చాలా అనర్థాలు ఉంటాయన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో చిన్న వాట్సప్ మెసేజ్ లు చేస్తే.. పోలీసులు తీసుకెళ్లి బట్టలూడదీసి కొట్టారని.. బూతులు తిట్టిన విషయాన్ని ఏ కార్యకర్త మర్చిపోలేదన్నారు. ఇలాంటి వారికి అవకాశం ఇవ్వొద్దని ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కోరారు. పరిశీలకులు ఆదోని కృష్ణమ్మ, మస్తాన్ యాదవ్, మంగలి ఆదినారాయణలు మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు.

## నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు

**తల్లికి వందనంపై టీఎన్ఎస్ఎఫ్ నేతల స్పందన**

కర్నూలు, (చైతన్యరథం): తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం పథకం ద్వారా అక్షరాల 8,745 కోట్ల రూపాయలను 67,27,000 విద్యార్థుల తల్లుల అకౌంట్‌లో జమ చేస్తూ లక్షలాది విద్యార్థులకు ఊరటనందించారని టీఎన్ఎస్ఎఫ్ నేతలు పేర్కొన్నారు. ప్రభుత్వంలో కేవలం 36 లక్షల మందికే అమ్మఒడి అందిస్తే నేడు కూటమి ప్రభుత్వం 67 లక్షల మందికి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్, విద్యా శాఖా మంత్రి నారా లోకేశ్‌కు టీఎన్ఎస్ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు జిల్లా అధికార ప్రతినిధి బోయ తేజ ఆదోని నియోజకవర్గ అధ్యక్షులు శ్రీ బెస్త జయ సూర్య ప్రధాన కార్యదర్శి శ్రీ బల్లెక్కలు సూర్య విద్యార్థినులు పాలాభిషేకం నిర్వహించి కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉన్న అందరికీ ఈ పథకం అమలు చెయ్యడంతో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి 66వ జన్మదినం పురస్కరించుకుని విద్యార్థులు కేకు కట్ చేసి జన్మదినాన్ని జరుపుకున్నారు. అనంతరం కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ



గతంలో ఏ ప్రభుత్వం చెయ్యనటువంటి కార్యక్రమాలు చేస్తూ విద్య వ్యవస్థను బలోపేతం చేస్తూ కేజీ నుండి పీజీ దాకా అనేక సంస్కరణలు చేపడుతూ రాష్ట్రం లో విద్యార్థి యువజనులు ఆనందంగా ఉన్నారని తెలిపారు. మెగా డీఎస్సీ విడుదల చేస్తూ టాటా, విప్రో, ఇన్ఫోసిస్, ఎల్జీ, ఇలా అనేక కంపెనీల ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పనలో భాగంగా యువత కు ఉపాధి అవకాశాలు కల్పించడానికిప్రభుత్వం పూనుకుంది.దార్శనికుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచం లో ఆంధ్ర ప్రదేశ్‌ను మేటి స్థానం లో నిలపెడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదోని నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రవి కుమార్, నూర్, శశి, వికాస్ రఘు, మౌనేష్, ఖదీర్, రసూల్, మనోజ్, ధనుంజయ, ఆకాష్ టీ ఎన్ఎస్ఎఫ్ మహిళా కమిటీ నాయకులు పాల్గొన్నారు

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాకు అనంత నేతల పరామర్శ

అనంతపురం, (చైతన్యరథం): టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా శ్రీనివాసరావును హిందూపురం ఎంపీ బీకే పార్థసారధి, మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, అనంతపురం ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, అనంతపురంజిల్లా టీడీపీ నాయకులు విశాఖపట్నం, సీతంపేటలోని తన నివాసంలో పరామర్శించారు. మాజీ ఎమ్మెల్య, పల్లా శ్రీనివాసరావు తండ్రి పల్లా సింహాచలం మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లా నాయకులు పల్లా శ్రీనివాసరావును కలిసి సానుభూతి వ్యక్తం చేశారు. సింహాచలం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు పల్లా శ్రీనివాసరావుతో కాసేపు ముచ్చటించారు. సింహాచలం నియోజకవర్గానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.



# నియోజకవర్గంలో 193 చెరువులు నింపాలన్నదే లక్ష్యం

**అభివృద్ధిలో స్టేట్ మోడల్‌గా పుట్టపర్తిని తీర్చిదిద్దుతాం, బుక్కపట్నం , ఎనుములపల్లి చెరువుకట్టపై జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

పుట్టపర్తి, చైతన్యరథం): పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులతోపాటు 2 రిజర్వాయర్లను నింపడమే తన కర్తవ్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని అన్ని చెరువులను వచ్చే మూడేళ్లలో కృష్ణా జలాలతో నింపుతామన్నారు. అంతకు ముందుగానే చెరువుల కరకట్టలను పటిష్టం చేసే విధంగా సాగునీటి కాలువలను మరమ్మతులు చేపట్టే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. బుక్కపట్నం చెరువు కట్టపై రూ.13.43 లక్షలతో పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి వద్ద రూ.2.09



లక్షలతో మంజూరైన జంగిల్ క్లియరెన్స్, కాలువ మరమ్మతు పనులను శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ చెరువు కరకట్ట మరమ్మత్తుల కోసం కోటి రూపాయలతో ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని ప్రస్తుతం 13.43 లక్షల నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి రంగాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోలవరం నిర్మాణాన్ని వేగవంతం చేశారని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులను ఈ మూడేళ్లలో నాంపుతామన్నారు. చెరువులను నింపి ఈ పుట్టపర్తి నియోజకవర్గాన్ని మరో కోస్తా ఆంధ్రగా మారుస్తామన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ అత్యంత కరువు ప్రాంతమైన సత్యసాయి జిల్లాను సస్య శ్యామలం చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014 లో హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి కృష్ణా జలాలను ఈ ప్రాంతానికి తీసుకొచ్చిన అపర భగీరథుడని కొనియాడారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్లు ఇచ్చే కార్యక్రమానికి ముందుగా కాలువ గట్లు చెరువుల కరకట్ట కాలువ నిర్మాణాలు పటిష్టం చేయడానికి బుక్కపట్నం చెరువు కట్టపై 13.43 , ఏనుముల పల్లి చెరువు కాలువ పనులకు రూ.2.09 లక్షల తో తొలి విడతగా మంజూరైన రూ 15 .52 లక్షలతో అభివృద్ధి పనులను చేపడుతోందని తెలిపారు. అన్ని చెరువులకు నీళ్లు తీసుకొచ్చి యోజకవర్గాన్ని మరో కోస్తా ఆంధ్రగా మారుస్తామన్నారు. ఎనుములపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర ఆలయం, శివాలయంలో ఆలయ పూజలు ఘనంగా స్వాగతం పలికారు.

## నాణ్యతలో రాజీపడొద్దు

**అన్న క్యాంటీన్ తనిఖీలో ఎమ్మెల్యే సింధూర, మాజీమంత్రి పల్లె**

పుట్టపర్తి, ( చైతన్యరథం): పట్టణ పరిధిలోని ఎనుములపల్లి వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు జన సేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ ,టీడీపీ నాయకులు సామకోటి ఆదినారాయణ, బోయ రామాంజనేయులు, విజయ్ కుమార్, మల్లిరెడ్డి, వలిపి శ్రీనివాసులు, సాగునీటి సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్ , ఉపాధ్యక్షులు సంజీవ రాయుడు,తెలుగు మహిళా నాయకురాలు యశోద రాయుడు, భాగ్య, మాధవీ, గంగాధర్, శ్రీనివాసులు, నాయుడు, సురేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ హయాంలో అభివృద్ధి దిశగా బీహార్

## ఆటవిక పాలన సాగించిన కాంగ్రెస్, ఆర్జేడీ - సివాన్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

పాట్నా: కాంగ్రెస్, ఆర్జేడీల హయాంలో సాగిన ఆటవిక పాలన నుంచి బీహార్‌కు విముక్తి కలిగించిన ఘనత ఎన్డీఏదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజలే మేలుకుని ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీల పాలన బీహారీయులను సుదీర్ఘ కాలం పేదరికంలోనే మగ్గిపోయేలా చేసిందని, ఇందులో దళితులే అతిపెద్ద బాధితులుగా మారారన్నారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతోందన్నారు.

ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు.

బీహార్ అభివృద్ధికి మరౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ. ఆర్జేడీ, కాంగ్రెస్లు పట్టించుకోని సరన్ జిల్లాలోనే ఈ రైల్వే ప్రాజెక్టు ఏర్పాటు చేశాం. తయారీ, ఎగుమతుల్లో ఈ జిల్లా ఇప్పుడు ప్రపంచ పటంలో స్థానం సంపాదించుకుంది. బీహార్ అభివృద్ధిని సుదీర్ఘకాలంగా 'జంగిల్ రాజ్' అడ్డుకుంది. కానీ, ఇప్పుడు బీహార్లో తయారైన రైలు ఇంజిన్‌ను ఆఫ్రికన్ దేశాలకు ఎగుమతి చేసే దశకు చేరుకున్నామని ప్రధాని తెలిపారు.

సబ్కా సాత్, సబ్కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్'



అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ విమర్శించారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. నేతల కుటుంబీకులు ధనవంతులు కాగా.. సామాన్యులు మాత్రం పేదలుగానే మిగిలిపోయారన్నారు. రానున్న రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రజాసేవ చేయకుంటే తాను ప్రశాంతంగా నిద్రపోలేనని.. రాత్రి-పగలు ప్రజల కోసమే పని చేస్తానని వ్యాఖ్యానించారు.

బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచంలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు.

ఈ సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (పీఎంఏవై-యూ) కింద 6,600 మంది లబ్ధిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై-యూ లబ్ధిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మరౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్ ఇంజిన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

---

### భారత్ కోసం గగనతలాన్ని తెరిచిన ఇరాన్

న్యూఢిల్లీ: ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల తన గగనతలాన్ని మూసివేసిన ఇరాన్.. భారత్ కోసం ప్రత్యేకంగా మినహాయింపు ఇచ్చేందుకు సిద్ధమైంది. దీంతో ఇరాన్ నగరాల్లో చిక్కుకుపోయిన సుమారు 1,000 మంది భారతీయ విద్యార్థులను 'ఆపరేషన్ సింధు' కింద ప్రత్యేక విమానాల్లో న్యూఢిల్లీకి తీసుకు వస్తున్నారు. రాబోయే రెండ్రోజుల్లో వీరంతా ఢిల్లీకి చేరుకుంటారు.

ఆపరేషన్ సింధులో భాగంగా ఇరాన్ లోని పలు నగరాల నుంచి ప్రత్యేక విమానాలు భారత్‌కు రానున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనికి ముందు ఇరాన్ నుంచి ఇప్పటికే 110మంది విద్యార్థులు ఢిల్లీకి చేరు కున్నప్పటికీ వీరుతొలుత ఆర్మేనియా..అక్కడునుంచి భారత్‌కు వచ్చా రు. వారం క్రితం ఇజ్రాయెల్ చేసిన మెరుపు దాడులతో ఇరాన్‌లోని అనేక స్థావరాలు ధ్వంసమయ్యాయి.అనంతరం ఇజ్రాయెల్‌పై క్షిపణి, డ్రోన్లతో ఇరాన్ ప్రతిదాడులకు దిగింది.ఈ నేపథ్యంలోనే తన గగన తలాన్ని మూసివేయడంతో అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచి పోయాయి.తాజాగా భారతీయ విద్యార్థులను తరలించేందుకు ఇరాన్ ప్రత్యేకంగా మినహాయింపు ఇవ్వడంతో తరలింపు ప్రక్రియ సులభం కానుంది.ఇదిలాఉంటే ఇరాన్‌లో దాదాపు 4వేలమంది భారతీయులు ఉండగా.. అందులో 2వేల మంది విద్యార్థులేనని సమాచారం.

### శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర మరోసారి వాయిదా

న్యూఢిల్లీ: భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర మరోసారి వాయిదా పడింది. ఈ నెల 22న ఈ రోదసి యాత్ర ఉంటుందని ఇటీవల ఇస్రో ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా యాక్సియం-4 ప్రయోగం వాయిదా పడిందని నాసా ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ ప్రయోగానికి సంబంధించిన కొత్త తేదీని త్వరలోనే ప్రకటిస్తామని వెల్లడించింది.



యాక్సియం-4 కింద మరో ముగ్గురు ఆస్ట్రోనాట్లతో కలిసి శుభాంశు రోదసి యాత్ర చేపట్టనున్నారు. అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్' ఈ మిషన్‌ను నిర్వహిస్తోంది. ఇస్రో, అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా), ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)లు ఇందులో భాగస్వామ్యం వహిస్తున్నాయి. ఈ స్పేస్ క్యాప్సూల్‌ను ఫాల్కన్-9 రాకెట్ నింగిలోకి మోసుకెళుతోంది. ఇందులో శుభాంశు మిషన్ పైలట్‌గా బాధ్యతలు నిర్వహిస్తారు. ఈప్రయోగం తొలుత మే 29న జరగాల్సిఉంది. అయితే,వాతావరణం అనుకూలించక పోవ డం, సాంకేతిక సమస్య తలెత్తడం వంటి కారణాలతో పలుమార్లు వాయిదా పడింది. భూమి నుంచి బయల్దేరిన 28గంటల తర్వాత ఈ వ్యోమనౌక..అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)తో అనుసం ధానమవుతుంది. శుభాంశు బృందం అక్కడే 14రోజులపాటు ఉం టుంది.భారరహిత స్థితిలో పలుప్రయోగాలు నిర్వహించడంతో పాటు ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో ముచ్చటిస్తారు.

## నిర్వహణ సమస్యలు..
# 8 ఎయిర్ ఇండియా సర్వీసులు రద్దు

న్యూఢిల్లీ: అహ్మదాబాద్లో ఘోర విమాన ప్రమాదం తర్వాత నుంచి దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియా విమానాల్లో తరచుగా సాంకేతిక లోపాలు బయటపడుతున్నాయి. ఆ దుర్ఘటనను మరవకముందే ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన పలు విమానాల్లో సాంకేతిక సమస్యలు బయటపడటం కలవరపెడుతోంది. మరోవైపు, నిర్వహణ సమస్యలూ వెంటాడుతున్నాయి. దీని కారణంగా ఈ మధ్యకాలంలో పలు విమాన సర్వీసులు ఆలస్యమవుతున్నాయి. తాజాగా శుక్రవారం ఎనిమిది సర్వీసులను రద్దు చేసినట్లు ఎయిరిండియా ప్రకటించింది. మెయింటెనెన్స్, కార్యాచరణ సమస్యల కారణంగా వీటిని రద్దు చేసినట్లు వెల్లడించింది.

**రద్దయిన విమాన సర్వీసులు ఇవే..**

దుబాయ్ నుంచి చెన్నై రావాల్సిన ఏఐ906. ఢిల్లీ నుంచి మెల్‌బోర్న్ వెళ్లాల్సిన ఏఐ308, మెల్‌బోర్న్ నుంచి ఢిల్లీ రావాల్సిన ఏఐ309,



దుబాయ్ నుంచి హైదరాబాద్ రావాల్సిన ఏఐ2204, పుణె నుంచి ఢిల్లీ వెళ్లాల్సిన ఏఐ874, అహ్మదాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లాల్సిన ఏఐ456, హైదరాబాద్ నుంచి ముంబయి వెళ్లాల్సిన ఏఐ 2872, చెన్నై నుంచి ముంబయి వెళ్లాల్సిన ఏఐ571.

నిర్వహణ సమస్యల కారణంగా జులై రెండోవారం వరకు తమ అంతర్జాతీయ విమాన సర్వీసులను 15 శాతం తగ్గించనున్నామని ఎయిరిండియా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే 16 అంతర్జాతీయ మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించినట్లు కంపెనీ ప్రకటించింది. జూన్ 21 నుంచి జులై 15 వరకు ఈ సర్వీసుల తగ్గింపు కొనసాగుతుందని విమానయాన సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఉత్తర అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియాల్లోని నగరాలకు వెళ్లే సర్వీసులపై ఈ ప్రభావం పడనుంది. మరోవైపు ఢిల్లీ-నైరోబి, అమృత్‌సర్-లండన్, గోవా-లండన్ సర్వీసులను వచ్చే నెల 15 వరకు నిలిపివేస్తున్నట్లు తెలిపింది. భారీ సైజులో ఉండే బోయింగ్ 777 విమానాల్లో మరింతగా తనిఖీలు చేపట్టనుండటం, ఇరాన్ గగనతల మూసివేతల కారణంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. ప్రభావితమయ్యే ప్రయాణికులకు క్షమాపణలు తెలిపింది..

## పోలింగ్ వీడియోలు 45 రోజుల తర్వాత తొలగించొచ్చు: ఈసీ

న్యూఢిల్లీ: ఎన్నికల ఫలితంపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన సీసీటీవీ కెమెరా రికార్డింగ్‌లు, వెబ్‌కాస్టింగ్, వీడియో ఫుటేజ్‌లను తొలగించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. ఎన్నికల సరళికి సంబంధించిన వీడియోలను దుర్వినియోగం చేసి తప్పుడు కథనాలు సృష్టించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులకు మే 30న లేఖలు పంపగా.. ఆ విషయం తాజాగా బయటికొచ్చింది.

ఎన్నికల ప్రక్రియలో భాగంగా పలు దశల్లో చేపట్టే ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సీసీటీవీ రికార్డింగ్, వెబ్‌కాస్టింగ్ విధానాలపై ఈసీ ఆ లేఖలో సూచనలు జారీచేసింది.సాధారణంగా ఎన్నికలకు సంబంధించిన చట్టాల ప్రకారం.. ఈ రికార్డింగ్‌లు తప్పనిసరి కానప్పటికీ పారదర్శకత కోసం ఈసీ వీటిని ఓ సాధనంగా వినియోగిస్తోంది. అయితే, ఇటీవల ఈ రికార్డులను దుర్వి నియోగం చేసి కొందరు సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, కథనాలను వ్యాప్తి చేస్తున్నట్లు ఎన్నికల సంఘం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులకు ఈసీ పలు సూచనలు చేసింది.

ఎన్నికల ఫలితాన్ని సవాల్ చేస్తూ ఏ వ్యక్తి అయినా 45 రోజుల్లోపు సంబంధిత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసే వీలుంది. అందువల్ల పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన సీసీటీవీ, వెబ్‌కాస్టింగ్, ఫొటోగ్రఫీ డేటాను ఫలితాలు వెలువడిన 45 రోజుల వరకు భద్రపర్చాలి. ఆ లోగా సంబంధిత నియోజకవర్గంలో ఓటర్ల తీర్పును సవాల్ చేస్తూ ఎలాంటి పిటిషన్ దాఖలు కాకపోతే ఆ రికార్డింగ్‌లను ధ్వంసం చేయొచ్చు అని ఈసీ స్పష్టం చేసింది. ఎన్నికల ప్రక్రియకు




సంబంధించిన రికార్డింగ్‌లను దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు గతేడాది డిసెంబరులో కేంద్ర చట్టంలో సవరణలు చేశారు. సీసీ కెమెరా, వెబ్‌కాస్టింగ్ ఫుటేజీ, వీడియో రికార్డింగ్‌లను బహిరంగంగా తనిఖీ చేయకుండా ఆంక్షలు తీసుకొచ్చింది.

# ఎవరికోసం వేచిచూడం

- ఇజ్రాయెల్‌కు ఏది మంచిదైతే అదే చేస్తా
- అమెరికా గ్రీన్ సిగ్నల్‌పై నెతన్యాహు వ్యాఖ్య



ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈక్రమంలో ఇరాన్ అణుస్థావరాలపై దాడికి అమెరికా సిద్ధమవుతున్నట్లు వస్తున్న వార్తలు ఉద్రిక్తతలను మరింత పెంచాయి. ఈ క్రమంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. న్యూక్లియర్ స్థావరాలపై దాడులు చేసేందుకు అమెరికా ఆదేశాల కోసం వేచి చూడలేమన్నారు. ఇరాన్ అణుకేంద్రాలన్నింటినీ ధ్వంసం చేసే సామర్థ్యం తమ దేశానికి ఉందని నెతన్యాహు పేర్కొన్నారు. ఫోర్డోలోని భూగర్భ అణుకేంద్రం సహా ఇరాన్ న్యూక్లియర్ స్థావరాలపై దాడి చేయనున్నట్టు తెలిపారు. అయితే, ఇందుకు అమెరికా నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేవరకు వేచి ఉండబోమని స్పష్టంచేశారు. ఇప్పటివరకు నిర్వహించిన దాడుల విషయంలో కూడా యూఎస్ ఆదేశాల కోసం వేచి చూడలేదన్నారు. ఈసందర్భంగా ఇరాన్‌లో పరిపాలనను పతనం చేసే ఉద్దేశం తమకు లేదని, అది పూర్తిగా ఆ దేశ ప్రజలకు సంబంధించిన విషయమన్నారు. ఇరాన్‌పై దాడిలో యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ చేరాలనుకుంటున్నారా? లేదా? అనేది పూర్తిగా ఆయన నిర్ణయమేనన్నారు. తాను ఇజ్రాయెల్‌కు ఏది మంచిదో అదే చేస్తానని, అలాగే ట్రంప్ కూడా అమెరికాకు మంచి జరిగే నిర్ణయాలే తీసుకుంటారన్నారు. ఇరాన్ అణుస్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. ఈక్రమంలో అమెరికా కూడా ఇందులో చేరేందుకు సిద్ధమైనట్లు కథనాలు వెలువడ్డాయి. దీంతో పశ్చిమాసియాలోని పరిస్థితులపై సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. దీనిపై వైట్ హౌస్ స్పందిస్తూ.. ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టే విషయంలో ట్రంప్ రెండువారాల్లో నిర్ణయం తీసుకుంటారని తెలిపింది. ఇరాన్‌తో త్వరలో చర్చలు జరిగే అవకాశాలు ఉన్నాయా? లేవా? అనే అంశాన్ని బట్టి ట్రంప్ నిర్ణయం ఉంటుందని పేర్కొంది.

# ఇరాన్‌కు చైనా సాయం?

ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో ఫాక్స్ న్యూస్ కథనాలు



ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధంతో పశ్చిమాసియా రణరంగంగా మారింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. టెల్‌అవీవ్ యుద్ధంలో ఇరాన్‌కు చైనా రహస్యంగా సాయం చేస్తున్నట్టు తెలుస్తోంది. డ్రాగన్‌కు చెందిన పలు బోయింగ్ విమానాల్లో ఇరాన్‌కు ఆయుధాలు తరలిపోతున్నట్టు సమాచారం. ఫ్లైట్ ట్రాకర్ డేటా, యూరోపియన్ ఇంటెలిజెన్స్‌ను ఉటంకిస్తూ ఫాక్స్ న్యూస్ తన కథనంలో పేర్కొంది. జూన్ 14నుంచి దాదాపు ఐదు బోయింగ్-747 విమానాలు చైనాలోని వివిధ ప్రాంతాల నుంచి బయలుదేరాయి. అవి కజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, తుర్క్మెనిస్థాన్ మీదుగా ప్రయాణించి ఇరాన్ వైమానిక ప్రాంతానికి చేరుకున్నాయి. అక్కడినుంచి అవి ఎటువెళ్లాయనేది తెలియలేదు. అయితే, విమాన గమ్యస్థానాలు లక్సెంబర్గ్ కాగా.. అవి అసలు యూరోపియన్ గగనతలంలోకి ప్రవేశించకపోవడం గమనార్హం. సాధారణంగా ఈరకం విమానాలను రవాణా కోసం వినియోగిస్తారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌కు డాగన్ మిలిటరీ సాయం అందిస్తుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తన దీర్ఘకాల మిత్రదేశమైన టెహ్రాన్‌కు బీజింగ్ సాయం చేసే అవకాశం లేకపోలేదని పలువురు నిపుణులు కూడా పేర్కొంటున్నారు.

కాగా.. చైనానుంచి ఇరాన్‌కు వెళు న్నట్టు అనుమానిస్తున్న బోయింగ్-747 విమానాలతో తమకెలాంటి సంబంధం లేదని లక్సెంబర్గ్‌కు చెందిన కార్గో విమానయాన సంస్థ కార్గోలక్స్ వెల్లడించింది. ఈమేరకు తన అధికారిక సామాజిక మాధ్యమాల్లో ఓ ప్రకటనను విడుదల చేసింది. అందులో తన విమానాలు ఏవీ ఇరాన్ గగనతలాన్ని ఉపయోగించుకోవని కార్గోలక్స్ తెలిపింది. తమ ఎయిర్లైన్ కార్యకలాపాలు పూర్తిగా పారదర్శకంగా ఉన్నాయని వెల్లడించింది.

# అమెరికాతో చర్చించే ప్రసక్తే లేదు

## అణు ఒప్పందంపై ఇరాన్ రక్షణ మంత్రి అబ్బాస్

తమపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగు తున్న నేపథ్యంలో అమెరికాతో ఎలాంటి అణు ఒప్పంద చర్చలు జరిపేది లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. అణు ఒప్పందంపై ఇరాన్ చర్చలకురాని పక్షంలో రెండువారాల్లోగా దాడులపై నిర్ణయం తీసుకుంటానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇరాన్ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాఘ్చి స్పందిస్తూ.. 'అణు ఒప్పందానికి సంబంధించి అమెరికా చర్చలకు రావాలని పేర్కొంది. అయితే, మేం వాటిని తిరస్కరిస్తున్నాం' అని పేర్కొన్నారు. ట్రంప్ చేస్తున్న ఇజ్రాయెల్ అనుకూల వ్యాఖ్యలు చూస్తే.. దాడుల్లో అమెరికా ప్రమేయం ఉందనే విషయం స్పష్టమవుతోందన్నారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పలువురు నేతలు పిలుపునిచ్చారన్నారు. తాము ఆత్మరక్షణ కోసం పోరాడుతున్నామని, ఇది ఆగదని అరాఘ్చి అన్నారు. ఇరాన్ అణు ఒప్పందం కుదుర్చుకోవాలని ట్రంప్ ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. ఇదే సమయంలో 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో అణు స్థావరాల లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించింది. పరస్పర దాడులతో పశ్చిమాసియా రణరంగంగా మారింది. ఈ క్రమంలో ఇరాన్‌పై సైనిక చర్యకు అమెరికా సిద్ధమవుతున్నట్టు ఇటీవల కథనాలు వెలువడ్డాయి. దీనిపై వైట్ హౌస్ స్పందిస్తూ.. ట్రంప్ ఈ విషయంల రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటారని పేర్కొంది. టెహ్రాన్‌తో దౌత్యపరమైన పరిష్కారానికే అధ్యక్షుడు సిద్ధంగా ఉన్నారని తెలిపింది.





# ఊతపదమా.. సెంటిమెంటా?

## ట్రంపు 'రెండువారాల' గడువుపై చర్చ

సాధారణంగా మాట్లాడుతున్నప్పుడు గానీ,ఏదైనా అంశంపై ప్రసంగిస్తున్న ప్పుడు గానీ కొన్ని ఊత పదాలు వాడుతుంటాం. అవి లేకపోతే ప్రసంగం ముందుకువెళ్లదు. అలాగే, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు 'రెండు వారాలు' అనేది ఊతపదంలా మారిపోయింది. అంతేకాకుండా విధాన రూపకల్పనలో అది ఓ నిర్దిష్ట గడువుగా తయారైంది. ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టే విషయంలో రెండు వారాల్లోపు అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకుంటారని వైట్ హౌస్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అయితే, ట్రంప్ రెండు వారాల గడువు పెట్టడం ఇదే తొలిసారి కాదు. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ వైఖరిపై విలేకరులు గతంలో ప్రశ్నించగా.. రెండువారాల్లో చెబుతానని ట్రంప్ సమాధానమిచ్చారు. చాలా కాలంగా పెండింగులోవున్న మౌలిక సదుపాయాల ప్యాకేజీ గురించి అడిగిన ప్పుడూ రెండు వారాల్లో ఏదో ఒకటి తేలుతుందన్నారు.నూతన పన్ను విధానం గురించి ప్రశ్నించి నప్పుడూ రెండు వారాల్లో సమాధానం చెబుతానన్నారు. ఇలా ప్రతి అంశంలోనూ ఆయన రెండువారాల గడువు విధించడం ఆన వాయితీగా మారిపోయింది. అయితే.. వ్యాపారవేత్త కూడా అయిన ట్రంప్ మామూలుగానే అలా చెప్పేస్తున్నారా? లేదంటే..అలాగడువు విధించడం వెనుక ఇతర కారణాలేమైనా ఉన్నాయా?



అన్నది మాత్రం సందేహంగా మారింది. అణు కార్యక్రమంపై ఇరాన్ వెనక్కి తగ్గ కపోతే,తాము సైనిక చర్య చేపడతామని ట్రంప్ ఇది వరకే హెచ్చరించారు. ఇజ్రా యెల్- ఇరాన్ యుద్ధంలో అమెరికా జోక్యంపై ప్రపంచవ్యాప్తంగా చర్చించు కుంటున్న తరుణంలో.. తమ తుది నిర్ణ యాన్ని రెండు వారాల్లో వెల్లడిస్తామని ట్రంప్ చెప్పడం ఆసక్తిగా మారింది.

# ఫోన్ కాల్ లీక్

## థాయ్ ప్రధాని పదవికే గండం

అధికారం చేపట్టిన పది నెలలకే థాయిలాండ్ యువ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రాకు పదవీగండం ఎదురైంది. పొరుగుదేశం నేతకు ఆమె చేసిన ఓ ఫోన్ కాల్ లీక్ అవడం... పీఠానికి ఎసరు పెట్టింది. ఆమె ప్రధాని పదవికి రాజీనామా చేయాలని డిమాండ్లు వెల్లువెత్తగా.. ఇప్పటికే సంకీర్ణ ప్రభుత్వానికి ప్రధాన భాగస్వామి మద్దతు ఉపసంహరించుకుంది. ఇంతకీ ఏం జరిగింది..?

**ఫోన్కాల్ తెచ్చిన తిప్పలు..**

థాయిలాండ్‌కు పొరుగునవున్న కంబోడియా మాజీ ప్రధాని హున్‌సేన్ 2023 వరకు అధికారంలో ఉన్నారు. ఆ తర్వాత పదవి నుంచి దిగిపోగా.. ఆయన కుమారుడు హున్ మానెట్ అధికార పగ్గాలు చేపట్టారు. అయితే, పదవిలో లేకపోయినా కంబోడియా రాజకీయాలను ప్రభావితం చేయగల వ్యక్తి హున్‌సేన్. ఇటీవల ఆయనకు థాయ్ ప్రధాని షినవత్రా ఫోన్ చేశారు. అంకుల్ అంటూ ఆయనను సంబోధించిన ఆమె.. తన దేశంలోని పరిస్థితులను వివరించారు. ఈ



సందర్భంగా థాయ్ ఆర్మీ కమాండర్ తనకు వ్యతిరేకంగా ఉన్నాడని పేర్కొన్నారు.

అయితే, వీరిద్దరి మధ్య జరిగిన ఈ ఫోన్‌కాల్ సంభాషణ లీకైంది. సాధారణంగానే కంబోడియా- థాయిలాండ్ మధ్య సంబంధాలు అంతంతమాత్రంగానే ఉండగా.. సరిహద్దు వివాదాల కారణంగా ఈ మధ్యకాలంలో అవి మరింతగా దెబ్బతిన్నాయి. ఈ తరుణంలో ప్రధాని పొరుగుదేశం నేతతో మాట్లాడిన తీరు వివాదాస్పదమైంది. ఆమెపై విమర్శలు వెల్లువెత్తాయి. సొంత పక్షం నుంచే ఎదురుదెబ్బ తగిలింది. ప్రధాని ఫోన్‌తో తమ దేశ పరువు, ఆర్మీ గౌరవం దెబ్బతిన్నాయని ఆరోపిస్తూ షినవత్రా సంకీర్ణ ప్రభుత్వం నుంచి కన్జర్వేటివ్ భూమా జాయ్ థాయ్ పార్టీ విడిపోయింది.

**తిరుగుబాటు తప్పదా..?**

ప్రస్తుతం థాయ్ పార్లమెంట్‌లో కనీసం 69మంది ఎంపీలు ఆమెకు మద్దతు విరమించుకున్నారు. దీంతో షినవత్రాకు స్వల్ప మెజార్టీ మాత్రమే మిగిలింది. ఈ వివాదం ఇలాగే కొనసాగితే సంకీర్ణ ప్రభుత్వంలో తిరుగుబాటు తప్పదనే సంకేతాలు కన్పిస్తున్నాయి. అదే జరిగితే ప్రభుత్వం కుప్పకూలడం ఖాయం. దీంతో మళ్లీ ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి వస్తుంది. థాయిలాండ్ బిలియనీర్, మాజీ ప్రధాని తక్సిన్ షినవత్రా కుమార్తె అయిన షినవత్రా.. గతేడాది ఆగస్టులో ప్రధాని పదవిని చేపట్టారు. 37 ఏళ్లకే ప్రధాని పీఠాన్ని అధిష్ఠించిన ఆమె.. ఆ దేశ చరిత్రలోనే అతి పిన్న ప్రధానిగా, రెండో మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించారు. అంతేనా అందం, ఫ్యాషన్స్‌లోనూ స్టైల్ ఐకాన్‌గా, బ్యూటిఫుల్ పీఎంగా నెట్టింట విశేష ఆదరణ సొంతం చేసుకున్నారు.

# కుబేర.. ఎన్నో ప్రత్యేకతలు!



ధనుష్, నాగార్జున ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర'. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ నేపథ్యంలోనే దీనిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు నటి సాయిపల్లవి. ఈ ప్రాజెక్టులో ఎన్నో విశేషాలు ఉన్నట్లు చెప్పారు. టీమ్ అందరికీ ఇది సంతోషాన్నివ్వాలని ఆమె కోరుకున్నారు. తన గురువు (శేఖర్ కమ్ముల) మరో అద్భుతమైన విజయాన్ని అందుకోవాలని సాయిపల్లవి ఆకాంక్షించారు. "కుబేర" ఎంతో ప్రత్యేకమైన చిత్రం. దీనికి ఎన్నో కారణాలున్నాయి. సవాలుతో కూడుకున్న పాత్రలను ఎంచుకోవడంలో ఎప్పుడూ ముందుండే ధనుష్ మరోసారి తన నటనతో ప్రేక్షకులను అలరించనున్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు నాగార్జునను ఇలాంటి అద్భుతమైన పాత్రలో చూడటం అభిమానులకు కనువిందు. శేఖర్ తెరకెక్కించే చిత్రాల్లో కథానాయికల పాత్రలు పవర్ఫుల్‌గా ఉంటాయనే విషయం సినీ ప్రియులందరికీ తెలుసు. ఇందులో రష్మిక పోషించిన పాత్ర ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. ప్రస్తుతం బ్లాక్‌బస్టర్‌గా కొనసాగుతోన్న ఆమెకు ఈ సినిమా మరో విజయాన్ని అందించనుంది. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్.. మీ కెరీర్లోని బెస్ట్ ఆల్బమ్స్ ఇదీ ఒకటి కానుంది.

ఈ సినిమా కోసం చెమటోడ్చిన ప్రతిఒక్కరికీ ప్రశంసలు దక్కాలని కోరుకుంటున్నా. స్వచ్ఛమైన హృదయం, అద్భుతమైన టాలెంట్ కలిగిన వ్యక్తి, నాకెంతో ఇష్టమైన దర్శకుడు శేఖర్ కమ్ముల. తన కథలతో ఎంతోమందిలో స్ఫూర్తి నింపారు. అలా, ప్రేరణ పొందిన వారిలో నేనూ ఒకదాన్ని. నా గురువు ఎప్పుడూ సంతోషం, ఆయురారోగ్యాలతో జీవించాలని, ఇలాంటి అద్భుతమైన కథలెన్నో మనకు అందించాలని నేను కోరుకుంటున్నా. నేడు ఈ టీమ్ అందరి ఆనందం కోసం నేను ప్రార్థిస్తున్నా" అని రాసుకొచ్చారు.




# ఘాటినుంచి నేడు 'సైలోరే'


టాలీవుడ్ స్టార్ బ్యూటీ అనుష్క శెట్టి నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'ఘాటి'. దర్శకుడు క్రిష్ డైరెక్ట్ చేస్తుండటంతో మూవీపై మంచి అంచనాలే ఉన్నాయి. సినిమా నుంచి ఇప్పటివరకు రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ కూడా ఆకట్టుకునేలా ఉండటంతో సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. అయితే, ఈ సినిమాను ప్రేక్షకులకు మరింత దగ్గర చేసేందుకు మేకర్స్ ప్రమోషన్స్‌ను వేగవంతం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ చిత్రం నుండి ఫస్ట్ సింగిల్ సాంగ్‌కు డేట్ ఫిక్స్ చేశారు.

'సైలోరే' అంటూ సాగే ఈ పాటను జూన్ 21న రిలీజ్ చేయబోతున్నట్లు ఓ కొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు. ఇక ఈ సినిమాకు నాగవెల్లి విద్యాసాగర్ సంగీతం అందిస్తుండగా.. సినిమాలో విక్రమ్ ప్రభు మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని యూవి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లు సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. చిత్రాన్ని జూలై 11న గ్రాండ్ రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది.



# వీరమల్లుకా.. ఇన్ని తిప్పలు!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి రానున్న లేటెస్ట్ మూవీ 'హరిహర వీరమల్లు'. ప్రేక్షకులు ఎంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారో.. సినిమా అంతకంతకూ ఆలస్యమవుతోంది. దర్శకుడు క్రిష్, జ్యోతికృష్ణ డైరెక్ట్ చేయడంతో సినిమాపై అంచనాలు భారీగానే క్రియేటయ్యాయి. సినిమాను అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కించారు. అన్నీ బాగానేవున్నా సినిమా విడుదల తిప్పలు ఇంకా ఎన్నాళ్లో అర్థంకావడం లేదు. ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకున్నా.. సినిమా రిలీజ్ డేట్ పలుమార్లు వాయిదా పడింది. ఇప్పుడు ఇదే ఈ సినిమా రిలీజ్‌కు ఆటంకం కలిగించే అంశంగా మారింది. ఈ చిత్రం పూర్తవక ముందే, ఓటీటీ రైట్స్ అమ్ముడయ్యాయి. అయితే, రిలీజ్ డేట్ పలుమార్లు వాయిదా పడటంతో ముందుగా ఓకే అయిన డీల్‌ను మార్చేందుకు ఓటీటీ పార్ట్నర్ ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ముందుగా రూ.75 కోట్ల మేర ఓటీటీ డీల్ కుదిరిందని.. అయితే, రిలీజ్ డేట్ వాయిదా పడటంతో రూ.65 కోట్లకు మార్చారని.. ఇప్పుడు మరో రూ.5 కోట్లు తగ్గించేందుకు సదరు ఓటీటీ పార్ట్నర్ పట్టుబడుతున్నారట. దీనికి చిత్ర నిర్మాత ససేమిరా అంటుండటంతో ఈ సినిమా రిలీజ్ డేట్ విషయం ఇంకా కొలిక్కి రావడం లేదని సినీ వర్గాల టాక్.



## కారవాన్‌లో ఏడ్చేసి..
# బయటికొచ్చే దాన్ని

భిన్నమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు తెలుగమ్మాయి అనన్య నాగళ్ల. తన బ్రేకప్ స్టోరీ గురించి తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. ఆ బాధను తట్టుకోలేకపోయానన్నారు. "కెరీర్ పరంగా ఒడుదొడుకులు, సవాళ్లను స్వీకరించడం అలవాటు చేసుకున్నా. ప్రశంసలతోపాటు విమర్శలనూ తట్టుకున్నాను. కానీ, వ్యక్తిగత జీవితంలో ప్రేమలో విఫలమైనప్పుడు మాత్రం ఎంతో బాధపడ్డా. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కొంతకాలానికి బ్రేకప్ జరిగింది. రెండేళ్లపాటు ఆ బాధను అనుభవించాను. అయితే.. చేసే పనిపై ఆ ప్రభావాన్ని పడనీయలేదు. రాత్రంతా ఏడ్చేసి ఉదయాన్నే జిమ్‌కు వెళ్లిపోయేదాన్ని. కారవాన్లో ఏడ్చేసి.. ఆ తర్వాత ఏం జరగనట్లు బయటకు వచ్చేదాన్ని. ఇంట్లో వాళ్లకు కూడా దీని గురించి తెలియదు. నా స్నేహితులకు మాత్రమే తెలుసు" అని అనన్య తెలిపారు. బాలీవుడ్‌లో తానొక ప్రాజెక్ట్ చేస్తున్నట్టు ఆమె చెప్పారు. అది –కథానాయిక ప్రాధాన్యమున్న చిత్రమన్నారు.

# ఆ బరువును బాధ్యతగా చూస్తున్నా



బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కీలక పాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'వార్ 2'. యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందుతోన్న సినిమా కోసం సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈనేపథ్యంలోనే చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ ఈ ప్రాజెక్టును ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్ట్ విషయంలో తనపై ఎంతో బరువు బాధ్యతలున్నాయన్నారు. ప్రేక్షకుల అంచనాలను దృష్టిలో ఉంచుకుని తాను వర్క్ చేస్తున్నట్టు చెప్పుకొచ్చారు. "వార్ చిత్రానికి ఎంతోమంది అభిమానులున్నారు. ఈ చిత్రానికి కొనసాగింపుగా వస్తోన్న చిత్రం కావడంతో 'వార్ 2' విషయంలో నాపై ఎంతో బాధ్యత ఉంది. ఇది నాకు దొరికిన గొప్ప అవకాశంగా భావిస్తున్నా. ఇలాంటి భారీ ప్రాజెక్టులో భాగమైనందుకు ఆనందిస్తున్నా. హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌వంటి స్టార్ హీరోలతో కలిసి వర్క్ చేస్తుండటంతో స్టోరీ లైన్ విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నా. యాక్షన్ పార్ట్స్, హృతిక్ రోషన్ –ఎన్టీఆర్ మధ్య ఘర్షణకు అవసరమైన వివాదాన్ని చూపించడం వంటి విషయాల కోసం ఎక్కువసమయం తీసుకున్నా. ఇద్దరు స్టార్ హీరోలు కలిసి చేసిన సినిమా కావడంతో ఇది నిజమైన ఇండియన్ సినిమా కానుంది. ఈ సినిమాపై అభిమానులు ఏవిధమైన అంచనాలు పెట్టుకున్నారో తెలుసు. థియేటర్లలో కూర్చున్నప్పుడు వారికి జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతిని ఇచ్చేందుకు ప్రతిక్షణం పనిచేస్తున్నా" అని అయాన్ ముఖర్జీ తెలిపారు. యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్స్‌పై స్పై యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఆరో చిత్రమిది. 2019లో విడుదలైన 'వార్‌కు కొనసాగింపుగా ఇది రూపొందుతోంది. కియారా అద్వాణీ కథానాయిక. ఆగస్టు 14న ఇది ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.